ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No 74003
ఉదయం ★ ★
Regd A-394

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు 28-00	రు 23-00
అర్ధ సంవత్సరానికి	రు 15-00	రు 12-00
మూడు నెలలకు	రు 8-00	రు 6-25
నెలకు	రు 2-85	రు 2-25

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్లాసిఫైడ్ 99 అంకెల వరకు	
కంటాక్టు కాలం అంకెకి	4-00
(100 అంకెల 12 నెలలు ,,	3-00
కంపెనీలు టెండరు, కోర్టు నోటీసులు ,	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు ,	4-00

110183

సంపుటి: 2 సంచిక: 11 ★ సికిందరాబాద్, 12-10-1961 గురువారం ★ 4 పేజీలు: 7 నయాపైసలు

వడపోత సంఘం సిఫార్సులకు శ్రీ సంజీవయ్య ఆక్షేపణ

అభ్యర్థుల నిర్ణయంలో విభిన్న సూత్రాలను పాటించారని విమర్శ

మూడవ వంతు పేర్లను ఆమోదించడంపై ఎన్నికల సంఘంలో వివాదాలు

హైదరాబాదు, అక్టోబరు 11

వచ్చే ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించే కార్యక్రమం అనుకున్నంత సాఫీగా జరగడం లేదని తెలుస్తున్నది.

వడపోత సంఘం సభ్యులు ఏ ప్రాంతపు విషయంలో తమ సిఫార్సులను చేశారో అర్థం కావడం లేదనీ కొందరి అభ్యర్థిత్వం విషయంలో ఒక రకమైన నియమాలను మరి కొందరి విషయంలో ఇంకో విధమైన నియమాలను అవలంబించినటు కనపడు తున్నదనీ, ఎన్నికల సంఘం నిన్నటి, ఇవాళటి సమావేశాలలో ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య గారితో సహా మరికొందరు సభ్యులు గట్టిగా వాదించినటు తెలుస్తున్నది.

అంతేకాక వడపోత సంఘం నిర్ణయాలవల్ల సంజీవయ్య అలూరి సత్యనారాయణ రాజాగారు ఉత్తరయలూ [illegible] చెందిన వారు అని సాధారణంగా అందుకే ఉన్న అభిప్రాయం నిరాధారమని కూడా వ్యక్తపడిందని అభిజ్ఞవర్గాలు అనిస్తున్నాయి.

ఏదో ఒక "నియమం"పై ముఖ్యమంత్రికి అనుకూలంగా ఉన్న వారికి టిక్కెట్లు లభించకుండా వడపోత సంఘం చేసిందనీ పెనుగంచిప్రోలు తరగతులకు చెందిన అభ్యర్థులను నిర్ణయించడంలోను ఈ విధంగానే "అన్యాయం" జరుగుతున్నదనీ అభిజ్ఞ మార్గాలవారు అంటున్నారు

వడపోత సంఘ సభ్యులు ముగురికి నన్ని పాతులు కావలసినవారు అయిన వారిని సిఫార్సు చేయడంలో పానిక కాంగ్రెసు సంఘాలు కాంగ్రెస్ వాదులు వారికి వ్యతిరేకంగాఇచ్చిన అభిప్రాయాలను, పోట్లను కూడా ఖాతరు చేయలేదని ఆరోపిస్తున్నారు.

ప్రస్తుత శాసన సభ్యులను వారు ప్రాతినిధ్యం వహిస్తున్న సహకార సంస్థలనుంచి సాధారణంగా మార్చకూడదనే నిబంధనను కొందరు నాయకుల మాజీ మంత్రుల విషయంలో ఏ కారణమూ లేకుండానే సడలించారనీ ఇందుకు సంజీవయ్య గారు తమ అభ్యంతరాన్ని తెలియజేశారనీ తెలుస్తున్నది

అభ్యర్థులను నిర్ణయించే విషయంలో అఖిల భారత కాంగ్రెసు సంఘం అనుసరిస్తున్నా కార్యనిర్ణయ పద్ధతిని కాకినాడ పార్టీ నాయకుడు వ్యవహరించారు అధ్యక్షుడూ ఎన్నికల సంఘం సిఫార్సులపై తమ అభిప్రాయాలను తెలుపుతూ ప్రత్యేక నివేదికలను పంపవచ్చును. ఎన్నికల సంఘ సభ్యులు తమ అభిప్రాయాలను మన్నించకపోయినట్లయితే తమ నివేదికలో ఎన్నికల సంఘ సిఫార్సులపై తమ అభ్యంతరాలను తెలియజేస్తారని పేర్కొనవచ్చు లేదు.

అయితే వడపోతసంఘం సిఫార్సు చేసిన పేర్లలో 70 శాతం అందరికీ ఆమోదయోగ్యంగానే ఉన్నాయి మిగతా 30 శాతం పేరుపైన అభిప్రాయ భేదం తప్పనట్లు కనపడు తున్నది.

తెలంగాణా అభ్యర్థులు

తెలంగాణ ప్రాంత అభ్యర్థులను నిర్ణయించడంలో లాలా ఇబ్బందులను ఎదుర్కొన వలసి వస్తుంది ఎన్నో సర్దాలు, అవరాలను ఉపవర్గాలూ వున్నాయి పిటికి నాయకత్వం వహించే నాయకు లెంతో మంది.

ప్రస్తుతం వున్న మంత్రి వరకు, "తెలుగుబాట్" పక్షం ఈ రెండింటిలోనూ అటువారు ఇటూ ఇటువారు అటూ మారుతున్న సూచనలు కానవస్తున్నాయి.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు బేగంపేట విమానాశ్రయంలో గంటసేపు గడిపారు. 500 మంది కాంగ్రెస్ కార్యకర్తలు విమానాశ్రయానికి వెళ్ళారు.

శ్రీ సంజీవరెడ్డితో శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ అలూరి సత్యనారాయణ రాజు, శ్రీ ఎమ్. వి. కృష్ణప్పలు మంతనాలు జరిపారు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రధానాలికలచుంత్రి శ్రీ పిడతల రంగారెడ్డిలు విమానాశ్రయానికి వచ్చే వెళ్లలేదు ఈ పరియాన్ని ఎవ్వరూ గుర్తించినట్లే కనపడదు.

శ్రీ సంజీవరెడ్డికి లారీ వాహనయోగం

బెంగుళూరు అక్టోబర్ 11

ఢిల్లీకి వెళ్ళే విమానాన్ని అందుకోటానికాను కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు పండ్ల లారీలో ప్రయాణించారు

అనంతపురంలో తమ స్వగ్రామం నుంచి తిరిగి వస్తున్న శ్రీ సంజీవరెడ్డి కారుబెంగుళూరుకు 70 మైళ్ల దూరంలో చెడిపోయినది

అప్పుడు అయన లారీలో కూర్చొన్న రాయలు గంటలు ఆలస్యంగా ఇక్కడికి చేరి విమానాన్ని అందుకోలేకపోయారు అయితే విమానం కూడా ఆలస్యమై [illegible] జరిగినది

నగరంలో వర్షాలవల్ల దెబ్బతిన్న ప్రదేశాలు

గవర్నర్ సందర్శన

హైదరాబాద్ అక్టోబర్ 11

గవర్నర్ శ్రీ భీమసేన్ నవాల్ నేడు ఉస్మాన్ సాగర్ హిమాయత్ సాగర్ చెరువులను సందర్శించారు ఈ రెండు చెరువుల తీవెలలో భారీ పగలు కురిసినందున అక్టోబర్ 7 8 తేదీలలో ఈ చెరువుల లోకి చాలా నీరు వచ్చినది అయితే ఈ చెరువులకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ ఎన్. కృష్ణారావు నమయిస్తూరివల నగరంలోని పల్లపు ప్రాంతాలకు పెద్ద ప్రమాదం తప్పినది భారీ వర్షాలు కురిసి చెరువులలోకి చాలా నీరు వస్తుందని ముందే ఊహించి అయన ఈ చెరువులలో సాధారణ నీటి మట్టంకన్న 10 అడుగులు తక్కువ నీటి మట్టం ఉండేటట్లు నీరు ను వదిలేశారు చెరువులలో నీటి మట్టం సాధారణ స్థాయిలో ఉన్న సమయంలో హఠాత్తుగా పెద యెత్తున కొత్త నీరు రావటతో చెరువులకు ప్రమాదం ఏర్పడటమేకాక నగరంలో మూసీ ఒడ్డున ఉన్న పలు ప్రాంతాలకు కూడా ప్రమాదం సంభవించి ఉండేది

గవర్నర్ మూసీలోని ఇమ్లిబన్ లంకను కూడా సందర్శించారు అప్పుడు శ్రీ కృష్ణారావు కూడా అయన వెంట వెళ్ళారు ఈ లంకలో అక్టోబర్ 7 8వ తేదీలలో మూసీ పొంగి పారినప్పుడు సుమారు 200 మంది చిక్కుకుపోయారు ఘాతవంతమైన ప్రాంతాన్ని కూడా గవర్నర్ సందర్శించారు

పాటియాలా వద్ద ఘోర బస్సు ప్రమాదం

52 మంది దుర్మరణం

పాటియాల అక్టోబరు 11

ఇక్కడికి 42 మైళ్ళ దూరంలో ఖనౌరీ సంతెం వద్ద ఒక ప్రయాణికుల బస్సు బోల్తా కొనుటలో పెద్ద ప్రమాదంలో 52 మంది ప్రాణాలు కోల్పోయినటు భావించబడుతున్నది

బస్సులో 55మంది ప్రయాణీకులు ఉన్నారట కండక్టరు డ్రైవర్ ఒక ప్రయాణికుడు మాత్రం ఏదో విధంగా బయట పడారు

ప్రధాని వద్దకు అలీగఢ్ విద్యార్థుల రాయబారం

న్యూఢిల్లీ అక్టోబరు 11

అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ విద్యార్థుల ప్రతినిధిబృందం ఒకటి నేడు ప్రధాని నెహ్రూను కలుసుకున్నది

ఈ ప్రతినిధి వర్గం నాయకుడు విద్యార్థి సంఘం అధ్యక్షుడు అయిన ఇస్తియాక్ హుసైన్‌అబిది యూనివర్సిటీలోను అలీగఢ్‌లోను ఇప్పటి పరిస్థితి ప్రధానికి వివరించామని అన్నారు

ఈ ప్రతినిధులు ప్రధానితో సుమారు గంటసేపు గడిపారు విద్యార్థి సంఘానికి ఇటీవల జరిగిన ఎన్నికల గురించి మరికొన్ని వివరాలను ప్రధానికి తెలిపారు

సమితితో యుద్ధానికి షోంబే సన్నాహాలు

భారీ యెత్తున ఆయుధాల ఖిడుకు యత్నం

లియోపాల్డ్‌విల్ అక్టోబర్ 11

కటాంగా అధ్యక్షుడు షోంబే సుమారు 24 కోటు విలువచేసే ఆయుధాల కోసుగోలుకై కాని, విదేశాలకు అప్పగించి ఇవ్వనిటు ఇక్కడ అధికారికంగా తెలిసినది

కొంతకాలం క్రితం ఈ డబ్బు అప్పిన విదేశీయులకో ప్రభుత్వానికి తెలుసునని అయితే వారి పేరు వెలడించ దలచుకోలేదని వారన్నారు

కొడిపియా సరిహద్దు సమీపంలో దక్షిణ కటాంగా ప్రాంతంలో విదేశ కిరాయి సైనికులను భారీయెత్తున శిక్షణ ఇప్పించుతున్న దన్న వార్తను అధికారులు ధృవపరచారు

సమితి కిరాయి సైనికులను ప్రవర్తించక పోవటం కిరాయి సైనికులకు కొత్త ధైర్యాన్ని పోసినదని సమితి సైనికులతో మరోసారి పోరాటానికి వారు సిద్ధపడుతున్నారని తెలుస్తున్నది

కొడిపియా ప్రభుత్వం కటాంగా ప్రభుత్వం మధ్య యుద్ధ విమానాలను ఇచ్చాయన్న అధికారిక వార్తలు ఇక్కడ సమితి వర్గాలలోను కేంద్ర ప్రభుత్వ వర్గాలలోను కంత సంతలదానికి కలిగించినవి

కటాంగా ప్రధానిగా షోంబేకు సహాయం చేస్తున్న ఇతర దేశీయులపై సమితి వర్గాల గురించి పరిశీలించటానికి కేంద్రాన్ని ముఖ్య సమస్యలు అధిక సమావేశాలు జరిపాయి

శుక్రవారి సమితి కేంద్ర కార్యాలయానికి చేరిన సమాచారాన్ని బట్టి రోడీషియా నుంచి విదేశ కిరాయి సైనికులు భారీ యెత్తున కటాంగాలో ప్రవేశించినటు తెలిసినది

ఇది ఇలా ఉండగా గతవారం పాసిపిల్‌కు వెళ్ళిన ఉపప్రధాని గిజెంగా తిరిగి రాకపోయినన్న వార్తలు ప్రచారంలో రావటంతో పరిస్థితి మరింత అయోమయం అయింది ఆ ప్రధాన అధ్యక్షుడు కసావుబూతో అయనకు తీవ్రమైన విభేదాలు ఉన్నాయని అంటున్నారు.

ఇదే నిజమైతే కేంద్ర ప్రభుత్వం మరింత బలహీనమై కాంగోలో అస్థిరత్వం ప్రబలగలదు

అస్సాం కాంగ్రెస్ నాయకుని రాజీనామా

గౌహతి అక్టోబరు 11

అస్సాం మాజీ ఆరోగ్య మంత్రి ప్రముఖ కాంగ్రెసువాది అయిన శ్రీ దేవేశ్వర్ శర్మ అస్సాంప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి పదవికి రాజీనామా చేశారు

రోడీషియా ప్రభుత్వం కటాంగా ప్రభుత్వం మధ్య యుద్ధ విమానాలను అమ్మారు అన్నారన్న అధికారిక వార్తలు ఇక్కడ సమితి వర్గాలలోను కేంద్ర ప్రభుత్వ వర్గాలలోను కంత సంతలదానికి కలిగించినవి

కటాంగా ప్రధానిగా షోంబేకు సహాయం చేస్తున్న ఇతర దేశీయులపై సమితి వర్గాల గురించి పరిశీలించటానికి కేంద్రాన్ని ముఖ్య సమస్యలు అధిక సమావేశాలు జరిపాయి

శుక్రవారి సమితి కేంద్ర కార్యాలయానికి చేరిన సమాచారాన్ని బట్టి రోడీషియా నుంచి విదేశ కిరాయి సైనికులు భారీ యెత్తున కటాంగాలో ప్రవేశించినటు తెలిసినది

ఇది ఇలా ఉండగా గతవారం పాసిపిల్‌కు వెళ్ళిన ఉపప్రధాని గిజెంగా తిరిగి రాకపోయినన్న వార్తలు ప్రచారంలో రావటంతో పరిస్థితి మరింత అయోమయం అయింది ఆ ప్రధాన అధ్యక్షుడు కసావుబూతో అయనకు తీవ్రమైన విభేదాలు ఉన్నాయని అంటున్నారు.

ఇదే నిజమైతే కేంద్ర ప్రభుత్వం మరింత బలహీనమై కాంగోలో అస్థిరత్వం ప్రబలగలదు

యు.పి సంఘటనలపై సమగ్ర దర్యాప్తు

జోషిందాలి శ్రీ మెహతా ప్రకటన

న్యూఢిల్లీ అక్టోబర్ 11

జాతీయ ఏకీకరణ సదస్సు జరిగిన అనతి కాలంలోనే ఉత్తర ప్రదేశ్‌లో సంఘటనలు చెలరేగడం గురించి పరిశీలించుకోవాలన్న ప్రజల అభిలాషను అందుకుని జోక్యం కృషిని అంతానం చేసి శాంతి అయిందని పార్టీ పోషకులు పార్టీ అధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా ఒక ప్రకటన చేస్తూ విమర్శించారు.

"వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓట్లు సంపాదించే నిమిత్తం కొన్ని పార్టీలు ఈ సంఘటనలను రెచ్చగొట్టాయని ఉత్తర ప్రదేశ్‌లోని హోం మంత్రి అన్నారు దేశంలో రాజకీయ వాతావరణం ఇంత కలుషితమైపోయిందా అనుకునేటి దుష్ట శక్తులను వెంటనే నిర్మూలించాలి ఈ అరోపణలు ఋజువుపరిచేయడానికి ఏ కొద్ది సాక్ష్యం సమర్పించినా వెంటనే సంబంధిత వ్యక్తులపై చర్యలు జరిపించాలి" అని శ్రీ మెహతా అన్నారు

ఐరాండ్ ప్రధానిగా తిరిగి లెమాస్ ఎన్నిక

డబ్లిన్ అక్టోబరు 11

ఐరిష్ పార్లమెంటు [illegible] ఎన్నికలో [illegible] ప్రధానిగా ఎన్నికయ్యారు [illegible] ఆయన ఎన్నికయ్యారు

బర్మా ప్రధాని ఉను పెకింగ్ రాక

పెకింగ్ అక్టోబర్ 11

బర్మా ప్రధాని శ్రీ ఉను విమానంలో పెకింగ్‌కు వచ్చారు చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్‌లై విమానాశ్రయంలో అయనకు స్వాగతమిచ్చారు అయన ఇక్కడ ఉన్న కాలంలోనే చైనా బర్మా సరిహద్దు ఒడంబడికపై సంతకాలు జరుగుతాయి

ఆక్రాయ్ ద్వారా రెండు లక్షల ఆదాయం

హైదరాబాద్ అక్టోబర్ 11

1961 సెప్టెంబర్‌లో ఆకాయ్ ద్వారా మునిసిపల్ కార్పొరేషన్‌కు 2 18 784 రూపాయల 62 నయాపైసల ఆదాయం వచ్చినది గత సంవత్సరం ఇదే నెలలో ఈ ఆదాయం 1 99 900 రూపాయల 62 నయాపైసలు మాత్రమే ఉండింది

కల్లోలాల అణచివేతకు ప్రివెంటివ్ డిటెన్షన్

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి కేంద్రం సలహా: రాష్ట్ర పరిస్థితిపై ప్రధానితో (శ్రీ) శాస్త్రి చర్చలు

న్యూఢిల్లీ అక్టోబర్ 11

మత కల్లోలాలను అణచివేయటానికి, కొట్లాటలు ప్రారంభిస్తున్న వారిని కఠినంగా శిక్షించటానికి ఇండియన్ పీనల్‌కోడ్‌కు ఇటీవల చేసిన సవరణతో బాటు అందుబాటులో ఉన్న సమస్త అధికారాలను వినియోగించుకొని గట్టి చర్యలు గైకొనాలని కేంద్ర ప్రభుత్వం ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరినది.

ఇండియన్ పీనల్‌కోడ్‌కు ఇటీవల చేసిన సవరణ మతకల్లోలాను రెచ్చగొట్టే వారికి కఠిన శిక్ష విధించటానికి అవకాశం కల్పిస్తున్నది

ఉత్తరప్రదేశ్‌లోని అలీగఢ్ చందౌసీ మీరట్, తదితర ప్రదేశాలలో ఇటీవల సంభవించిన సంఘటనలపై కేంద్ర ప్రభుత్వం నేడు అత్యున్నత స్థాయిలో పరిశీలన జరిపినది. అల్లరను అణచివేయటానికి కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలను గైకొన్నందుకు సంతృప్తి ప్రకటించబడినట్లు తెలుస్తున్నది

దేశ వ్యవహారాల మంత్రి శ్రీ లాల్ బహాదూర్ శాస్త్రి ప్రధాని నెహ్రూతో యు. పి. పరిస్థితిని గురించి చర్చలు జరిపినట్లు తెలుస్తున్నది శ్రీ శాస్త్రి తమ మంత్రిత్వ శాఖలోని ఉన్నతాధికారులతోను, మంత్రి శ్రీ దాతార్‌తోను కూడా చర్చలు జరిపారు. శ్రీ దాతార్ అలీగఢ్ నుంచి వచ్చిన సంగతి పాఠకులకు విదితమే అయన అక్కడి పరిస్థితి శ్రీ శాస్త్రికి వివరించారు.

శ్రీ శాస్త్రి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి బి గుప్తతో హోం మంత్రి శ్రీ చవాణ్‌లతో అనేక సార్లు టెలిఫోన్ ద్వారా సంభాషణలు

(మిగతా శీర్షిక పేజీలో)

అమెరికా బ్రిటన్‌లతో జరిపిన చర్చలు ఉపయోగకరంగావున్నవని శ్రీ గ్రోమికో ప్రకటన

మాస్కో, అక్టోబరు 11

"వాషింగ్టన్‌లోనూ లండన్‌లోనూ నేను జరిపిన చర్చలు ఉపయోగకరంగా వున్నాయి" అని మాస్కోకు తిరిగివచ్చినవెంటనేరా; విదేశాంగ మంత్రి శ్రీ ఆండ్రి గ్రోమికో ప్రకటించారు ఇంతకంటే ఎక్కువగా వాఖ్యానించడానికి అయన నిరాకరించారు. తూర్పు జర్మనీ 12వ వార్షికోత్సవంలో పాలొని వ్రసంగ ఉపన్యాసాని శ్రీ అలాస్టైర్ మికోయన్ కూడా మాస్కోకు తిరిగి వచ్చారు

సమితికార్యదర్శి నియామకంపై చర్చల వైఫల్యం

న్యూయార్క్, అక్టోబర్ 11

భద్రత రాజ్యసమితికి తాత్కాలిక కార్యదర్శి నియామక విషయమై అమెరికా, రష్యాల మధ్య సాగుతున్న సంప్రదింపులు విఫలమయాయి.

ఉభయులమధ్య జరిగిన సంప్రదింపులవల్ల ప్రయోజనమేమీ లేకపోగా అవి కలతలకు మరి అవకాశం కలిపించినవి అభిజ్ఞులు అంటున్నారు

కార్యవర్తినిగా ఎన్నుకోగల రనే ఆశ ఒక్కరోజు ఊగిసలాడించి కాని మళ్ళీ పూర్తి స్థాయి రాజ్యాల మధ్య ఆరోపణలు మొదలయాయి ఉభయులంతో ఆ ఆశను వమ్ము గావించింది

మొన్నరాత్రి అమెరికా ప్రతినిధి సీనెన్సన్ రష్యా విదేశీయమంత్రి గ్రోమికోతో సంప్రదించినప్పటి స్థితి గతులు అతావహంగా ఉన్నాయన్నారు

అనంతరం రష్యా విదేశాంగ శాఖ ఉపమంత్రి జోరిన్‌తో అమెరికా సీనియర్ ప్రతినిధి యాన్ 90 నిమిషాలు సంప్రదించారు

జోరిన్ చర్చలు ముగించి వస్తూ పత్రికలకు ఆసక్తికరంగా సంభాషణలు సాగాయన్నారు

కార్యదర్శి నియామకం వరకు, అలా ఉండగా ఈ కార్యదర్శి తీసుకోవలసిన నిర్ణయాలపై, విషయంలో అభిప్రాయ భేదాలున్నాయని తెలుస్తున్నది.

అమెరికాతో చర్చలకు చైనా సంసిద్ధత

రాయిటర్ ప్రతినిధితో జరిపిన గోష్ఠిలో మార్షల్ చెన్-యీ ప్రకటన

పెకింగ్, అక్టోబర్ 11

అమెరికా-చైనాలమధ్య తలెత్తిన ఉద్రిక్తతలను సడలించే నిమిత్తం విదేశాంగ మంత్రుల స్థాయిలో అమెరికాతో చర్చలు జరుపడానికి చైనా అభిలషిస్తున్నదని చైనా విదేశాంగ మంత్రి మార్షల్ చెన్-యీ అన్నారు.

బ్రిటిష్ వార్తా సంస్థ "రాయిటర్" జనరల్ మేనేజర్ శ్రీ వాలస్ ఎలోసేతో జరిపిన ఇంటర్వ్యూలో శ్రీ చెన్-యీ పై విధంగా ప్రకటించారు

"వార్సాలో రాయబారుల స్థాయిలో చర్చలు జరుపుతున్నాము. ఇటీవలే ఉన్న విదేశాంగ మంత్రుల స్థాయిలో చర్చలు జరుగుతున్నాయి

విదేశాంగ మంత్రుల స్థాయిలో చర్చలు జరగాలని ఎవరేనా నాచేసి అందులు మేము అభ్యంతరం తెలుపము" అని శ్రీ చెన్-యీ అన్నారు

కొరియా సమస్యకు సంబంధించి వంభవాలను గురించి తాను తన ప్రభుత్వంతో సంప్రదించలేదని

(మిగతా శీర్షిక పేజీలో)

పోలండ్ అధ్యక్షునికి ఢిల్లీలో మనస్వాగతం

న్యూఢిల్లీ, అక్టోబరు 11

పోలండ్ అధ్యక్షుడు శ్రీ అలెగ్జాండర్ జవాడ్స్కీ మూడు రోజుల పర్యటనపై నేటిసాయంకాలం ఇక్కడికి వచ్చారు.

పాలం విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ, ప్రధాని నెహ్రూ వ్రభృతులు అయనకు మనస్వాగతం ఇచ్చారు.

88 మంది సభ్యులను తీసుకొని వస్తున్నపోలిష్ అధ్యక్షునివిమానాన్ని భారత వైమానిక దళానికిచెందిన ఎనిమిది జెట్ యుద్ధ విమానాలు ఎదురేగి వెళ్ళి వెంటతీసుకొని వచ్చాయి విమానం సరిగా 4 30 గంటలకు దిగినది.

జవాడ్స్కీ విమానంలో నుంచి దిగుతుండగా 21 శతఘ్నులు (పేల్చబడినవి మొదట ఉపరాష్ట్రపతి అయనతో గాతంగా కరచాలనం కేసారు తర్వాత ప్రధాని అయనకు స్వాగతం చెప్పారు. ఢిల్లీ మేయర్ అయనకు పూలమాల వేశారు రాష్ట్రపతి తరపున అయన సైనిక కార్యదర్శి అతిథి స్వాగతం చెప్పారు.

పోయుధ బలాల దళం వందన సమర్పణ అనంతరం పోలండ్ ప్రతినిధులను కొందరు పార్లమెంటు సభ్యులను అయనకు పరిచయం చేశారు.

పోలిష్ బాలబాలికలు అయనకు పుష్పగుచ్ఛాలను సమర్పించారు.

తమ స్వాగతోపన్యాసంలో శ్రీ రాధాకృష్ణ తాము, ప్రధాని నెహ్రూ పోలండ్ వెళ్ళిన విషయాన్ని వర్ణించి ఈ సమయంలో పోలండ్‌లో జరుగుతున్న పునర్నిర్మాణ కృషిని కొంత చూడగలిగామని, భారత దేశం కూడా ఇదేవిధంగా అటువంటి కృషి కొనసాగిస్తున్నది గనుక అది తమకు ప్రయోజన కరమైనదని అన్నారు.

స్వల్పకాలమే ఈ దేశంలో ఉంటున్నప్పటికి మీ పర్యటన సందర్భంలో మీరు "మేముపంచేస్తున్నది మీపట్ల మీ ప్రజలపట్ల మాకున్న స్నేహభావాన్ని గమనించగలరని" శ్రీ రాధాకృష్ణ అన్నారు.

సిరియాకు చైనా పరిగణన

హాంగ్‌కాంగ్, అక్టోబరు 11

కమ్యూనిస్టు చైనా నూతన సిరియన్ ప్రభుత్వాన్ని గుర్తించినది

రాయబార స్థాయిలో ఈ దేశంతో సంబంధాలు కూడా ఏర్పరచుకొంటున్నది.

సమితికార్యదర్శి నియామకంపై చర్చల వైఫల్యం

న్యూయార్క్, అక్టోబర్ 11

భద్రత రాజ్యసమితికి తాత్కాలిక కార్యదర్శి నియామక విషయమై అమెరికా, రష్యాల మధ్య సాగుతున్న సంప్రదింపులు విఫలమయాయి.

ఉభయులమధ్య జరిగిన సంప్రదింపులవల్ల ప్రయోజనమేమీ లేకపోగా అవి కలతలకు మరి అవకాశం కలిపించినవి అభిజ్ఞులు అంటున్నారు

కార్యవర్తినిగా ఎన్నుకోగల రనే ఆశ ఒక్కరోజు ఊగిసలాడించి కాని మళ్ళీ పూర్తి స్థాయి రాజ్యాల మధ్య ఆరోపణలు మొదలయాయి ఉభయులంతో ఆ ఆశను వమ్ము గావించింది

మొన్నరాత్రి అమెరికా ప్రతినిధి

మిలు రేటుపై రేయన్
Shakti Silks
సూటింగ్స్ అద్భుతం
* 17 సరికొత్త రేయన్ డిజైను
స్పెషల్ సేల్స్ ఎంపోరియం
* కోఠీ వండర్‌బిల్డింగ్ ఫోన్ 24127 సుల్తాన్‌బజార్
* ఉమరుదీమహాల్ ఎదుట ఫోన్: 85487 అబిడ్స్‌రోడ్

పంచాంగం

గురువారం
12 అక్టోబరు 1961

శ్రీ ప్లవ నం॥ ఆశ్వయుజ శుద్ధ తదియ రాత్రి 2-10 వరకు. విశాఖ తెల్లవారు జామున 4-42 వరకు, నర్జ్యం ఉదయం 9-44 మొదలు 11-24 వరకూ.

వ్యాపారస్తులకు: వెండి, బంగారాలు, తేజి, వస్తుమూలు నిలకడ. రూపాయిదినుసులు తేజి, బెల, కొబ్బరి, తేజి వస్తువు మంది ధాన్యాలు అవరాలు మెరుగుగా ఉండును.

రైతులకు: కోతలకు, ధాన్యాలు పశువులు కొనుటకు, చెట్లు నాటుటకు మంచిది. నూతన పనులకూ వ్రతి కూలము.

మంచిచెడలు: డబ్బు ఇచ్చివచ్చుకోడాలకు, స్థిరాస్తి పరిష్కారాలకు, అధికారులను కలుసుకొనుటకు వ్యాపారవృద్ధికి, లలితకళలకు, మంచిది. పాయంత్రం అప్పులిచ్చుటకు, ప్రెక్యులేషన్ మంచిది కాదు.

అదృష్ట సంఖ్యలు :—3-8-6

ఆంధ్ర భూమి

గురువారం 12 అక్టోబరు, 1961

జాబితా తయారులో జాప్యం

ఢిల్లీలో కూర్చున్న కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీవారు, వడపోత సంఘం అనే పేరున న్యాయవాదులు అల్లూరి, బ్రహ్మానందరెడ్డి, వళ్ళంరాజు, ఆ పేరాధారాలు సాధనపడి కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా తయారు చేస్తున్నారు. టికెటు విషయంగా లభిస్తుందని ఆశగా ఉన్నవారు, ఏమో అని వందిహస్తున్నవారు— ఇవ్వరలవారూ జాబితా [illegible] ఎదురు [illegible]. వారిలో చాలా [illegible] ఢిల్లీలో తిష్ట [illegible] కూర్చున్నారు. [illegible] జాబితా [illegible] తక్కిన [illegible] ఎన్ని [illegible] వంతున [illegible] ఏడు [illegible] తర్వాత మళ్ళీ [illegible] పోటీలు పెట్టుకుని పరీక్షిస్తూ కూర్చోవాదన్నమాట. మానసికంగా ఎవరికీ అది మంచిదికాదు.

వడపోత సంఘంలో యిద్దరు సభ్యులు వ్యక్తుత్వంలో అతి యిష్టమైన శాఖలను నిర్వహించే మంత్రులు క్షణం తీరికలేని పరిపాలకులు కాని వారి సమయంలో అత్యధికభాగం అభ్యర్థుల నిర్ణయం అనే పాత్ర [illegible] వినియోగిస్తుంది. ఎన్నికల కమిటీలో యితర మంత్రుల స్థితి అలాగే ఉండవచ్చును. అందువల్ల అటు పరిపాలనా వ్యవహారాలకు అవసరమయిన దీక్ష, శ్రద్ధ, పరిశీలన అందివ్వలేక పోవచ్చును. ఇదివాంఛనీయమేనా? అలాగే మీ లేదు. అటు మంత్రులుగా యిటు పార్టీ నాయకులుగా, రెండుబాధ్యతలనూ సమాన దీక్షతోనే నిర్వహిస్తున్నామని వారు అనవచ్చును. వారి కంతటి అసాధారణ శక్తి, పాటవం ఉంటే మనం అనందించవలసిందే.

ఏది ఏమైనా అభ్యర్థుల జాబితాకోసం ఆరుమాసాల కృషి అనవసరం, వృధా అనిపిస్తుంది. పరిశీలన సాగుతున్న కొద్దీ, రకరకాల అందోళనలకూ, ఒత్తిడులకూ రాయబారాలకూ, ఫిర్యాదులకూ పోత్సాహం లభిస్తుంది. ఖచ్చితమైన నిర్ణయాలు త్వరితగతిగా జరిగిన నాడు అసంతృప్తులు సర్దుకుంటాయి. విలంబన జరిగిన కొద్దీ అశాంతికి దోహదంకలుగుతుంది. అందువల్లయినా విలంబన జరుగుతుంది. వెరసి ఒక విషమ చక్రం ఏర్పాటవుతుంది.

ఇదివరకెన్నడూ లేనంత మంది అభ్యర్థులు యీసారి కాంగ్రెస్ టికెట్లకోసం ఎగబడుతున్నారు. నూతన దృష్టికి అది కాంగ్రెస్ బలానికి చిహ్నంగా కనబడినా వివరకు యీ సంరంభమే కాంగ్రెసు బలహీన పరచవచ్చు. కాంగ్రెస్ టికెటు కివ్వని వారూ అర్హులే అనే దురభిప్రాయం పెల్లుబికితే ఒక రాజకీయ పార్టీగా కాంగ్రెస్ సిద్ధాంతాలకూ, ఆశయాలకూ వ్యతిరేకమైన స్వరూపం చెరిగిపోతున్నట్టు కాదా"

జరిగినదేదో జరిగింది. త్వరలో జాబితాను తయారు చేసి మంచిరోజుకో దానికి కటుబడి నిలవడి అనంతర కార్యక్రమం పట్ల శ్రద్ధ వహించడం అవసరం. బ్రిటిష్ లేబర్ పార్టీ నాయకుడు కిమెంట్ లటీ 1945లో ప్రభుత్వాన్ని స్థాపించినప్పుడు తన మంత్రుల జాబితాను ఒక్క రోజులో తయారు చేసి పట్టికను సభ్యులముందు పెట్టారట. "ఇంత కన్న మంచి లిస్టు" మీకు తడితే సూచించండి, లేదా నా జాబితా ఆమోదించండి" అన్నాడట. అది కేవలం అర్హతలను బట్టి నిష్పాక్షికంగా తయారు చేసిన లిస్టు కాబట్టి నోరు మెదపడానికి ఎవరికీ అవకాశం లేకపోయింది.

అభ్యర్థుల అర్హతలకు కాంగ్రెస్‌వారికి ఒక సూత్రావళి తయారు చేసుకున్నది. నియమాలూ, సిద్ధాంతాలూ ఉండనే ఉన్నాయి. నిష్పాక్షికంగా వాటి ననుసరిస్తూ పోతే- జాబితా తయారు చేయడానికి నెల లో జరిగే వ్యవధిచాలు. కొలబద్దలు అలా మారుతూ వస్తూంటే అరు నెలలైనా చాలవు.

దుర్గుర్గ సమావేశంలో శ్రీ సంజీవరెడ్డిగారు గంభీరంగా ఆంధ్రప్రదేశ్‌ను [illegible] చారు, ఇక్కడి [illegible] ఏకగ్రీవంగా, అందరూ ఆమోదించిన జాబితాను తయారు చేస్తున్నారని ముందే యిచ్చారు. [illegible] నిజ [illegible] మన్నవలసిందే [illegible] పెద్దలందరూ విదేశకంగా [illegible] సమాధానపడి; కొంత యిచ్చి పచ్చుకోవడాలు జరిపించి, డిసెంటునోటు లేని పటిక తయారు చేయడం అవసరం. కమిటీలో ఒక వ్యక్తిముఖానికి నలభై ప్రేక్షకుల అభ్యంతరం ఉండదనీ, మరొక వ్యక్తిముఖానికి పదిప్రేక్షకులకూ అభ్యంతరం ఉండదనీ-అభిజ్ఞవర్గాల నుండి వినవస్తున్నాయి. అది నిజమే అయితే విచారకరం. వ్యక్తిత్వాలు, పాండిత్యాలూ, శక్తి బట్టాడా చేస్తే, అటు అభిప్రాయసమానికి పని కల్పించడమే కాక. యిక్కడి స్వతంత్రుల తేనెతుట్టె కలపి నట్టవుతుంది.

అందువల్ల ఏమిచూసినా, యిక్కడ [illegible] ఒక [illegible] దానికి [illegible] అవసరం.

తృతీయ ప్రణాళికలో న్యూస్‌ప్రింటు సౌకర్యం

కేంద్ర మంత్రి షా వివరణ

అహమ్మదాబాదు, అక్టోబరు 11

తృతీయ ప్రణాళికా కాలంలో 8రద్, మోరదాబాదు, పంజాబ్‌లలో మూడు న్యూస్‌ప్రింటు ఫ్యాక్టరీలను నెలకొల్పుతారని గుజరాత్ వాణిజ్య మండలి సమావేశంలో కేంద్రమంత్రి శ్రీ మనుభాయ్ షా వెలడించారు.

ఒక్కొక్క ఫ్యాక్టరీలో 60 వేల టన్నుల ఉత్పత్తి జరుగుతుంది.

ప్రభుత్వ వేపా న్యూస్ ప్రింట్ ఫ్యాక్టరీ ఉత్పత్తి శక్తిని ఈ ప్రణాళికలో రెట్టింపు చేస్తారనీ తద్వారా ప్రణాళికాంతానికి 2 లక్షల 40 వేల టన్నుల కాగితం భారత దేశం ఉత్పత్తి చేస్తుందని తెలిపారు.

ఈ ప్రణాళికలో ముఖ్యమైన పరిశ్రమలకు ఉత్పత్తి జరిగే అలోచన కూడా ఉన్నదని శ్రీ షా తెలిపారు.

విజయవాడలో ఉదయ భారతి

కార్యవర్గం ఎన్నికలు

విజయవాడ, అక్టోబరు 11

స్థానిక [illegible] శ్రీ కొడాలి రామోదరయ్య అధ్యక్షతను సమావేశమై 'ఉదయ భారతి' అను పేరు నూతన సంస్థను నెలకొల్పి దిగువ వారితో కార్యవర్గం ఏర్పరచారు.

అధ్యక్షులు - శ్రీ కొడాలి రామోదరయ్య ఎం.ఎ.ఎల్.ఎల్.బి. ఉపాధ్యక్షులు శ్రీ కసలూరి వెంకటేశ్వరరావు. బి.ఎల్.ఎల్. శ్రీ కాకు వీరయ్య, కార్యదర్శి: శ్రీ మలాది కనయ్య, యం.కాం.యల్ యల్ బి సంయుక్త కార్యదర్శి: యం. జయరామారావు. కోశాధికారి : యం. మల్లికార్జునరావు కార్యవర్గసభ్యులు, శ్రీయుం యస్ పాదరి, శ్రీ బి వై యల్ యస్. పాద ప్రసాదరావు. శ్రీ కె కృష్ణమూర్తి. శ్రీ యస్ అహమ్మద్. దర్శకులు (పబ్లిసిటీ): శ్రీ కొడాలి అదినారాయణ, వంగవీటి శ్రీ యం. కృష్ణయ్య, శ్రీ యం మల్లికార్జునరావు. శ్రీ యం వి సత్యనారాయణరావు శ్రీ కె అదినారాయణ శ్రీ కె. రామోదరయ్య నిర్మాణ సంఘం: శ్రీ యం వి సత్యనారాయణరావు, శ్రీ యం మల్లికార్జునరావు. శ్రీ కె. అదినారాయణ.

ఈ సంస్థను రిజిస్టరు గావించుటకు కావలసిన నిధి ఏర్పాటు చేయుటకు తీర్మానించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాటకములపై విధించిన వినోదపు పన్ను రద్దుచేయ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

పొన్నూరులో అరెస్టులు

పొన్నూరు అక్టోబరు 11

దాసిట్టు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ వి. రామయ్య నాయుడు, పొన్నూరు సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ యం. కేశవరావు పొన్నూరులోని శ్రీ వి నారాయణ, విద్యార్థి నాయకుడు [illegible] అరెస్టు చేశారు.

పొగాకు రంగాలు గారి [illegible] అమ్మడానికి ప్రయత్నిస్తూండగా పేక్ మహబూబ్ అనే అతనిని అరెస్టు చేశారు. ఇతని వద్ద నుంచి మూడు పేటల చుంద్రుహారాన్నీ, 2 ఉంగరాలనూ, ఒక చేతిగడియారాన్నీ పోలీసులు స్వాధీన పరచుకొన్నారు.

హైదరాబాదు, అక్టోబరు 11

స్వతంత్రపార్టీ గ్రామీణసాయి సదస్సు మెదక్ జిల్లాలోని జహీరాబాదులో ఈ నెల 22 నుంచి జరుగుతుంది.

వికారాబాద్‌నుండి పార్లమెంటు సీటుకు స్వతంత్రపార్టీ పోటి

సికింద్రాబాదు అక్టోబర్ 11

జోగిపేట, సదాశివపేట, సిద్దిపేట మెదక్ జిల్లాలలో స్వతంత్రపార్టీ అభివృద్ధి పథంలో నే ఉన్నదనీ అక్కడివ్రజలు తమకు మద్దతు లిస్తామని ఇటీవల అయ్యారాంలు ఏర్పరుచుకున్నవి హైదరాబాదు పటక వాణిజ్యదర్శి శ్రీ బి యల్ యస్ శాస్త్రి తెలుపుతున్నారు.

అక్కడ కనిపించిన పోత్సాహం దృష్ట్యా పార్టీ అభ్యర్థి నియామక పరంపంది పార్లమెంటుకు తమ పార్టీ పోటీచేసే విషయమై అలోచిస్తున్నదని తెలుపుతున్నారు.

ఆంధ్ర జాతీయ నాట్యమండలి సమావేశం

బాపట్ల, అక్టోబర్ 11

శ్రీ పి ఎల్ సుందరరావు అధ్యక్షతన జరిగిన జాతీయ నాట్యమండలి ఆంధ్ర శాఖ సాధారణ సమావేశంలో తిరుపతి నిర్వహిస్తుపోటీలలో విజయం పొందిన వారికి బహుమతుల ప్రదానం చేశారు.

ప్రభుత్వం విధించదలచిన వినోదపు పన్ను ఆంధ్ర సినీ ప్రదర్శనాభివృద్ధికి అటంకం కలిగిస్తుందని తీర్మానించారు.

సభాధ్యక్ష వ్యవసాయానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు శ్రీ కె ఎస్ రాయి వ్రాసిన వాటకాన్ని ప్రదర్శించాలని నిర్ణయించారు.

శ్రీ యుతులు పి. గోపాలరావు [illegible] మార్తి డాక్టర్ సోంబశివరావు [illegible] శ్వరరావు శ్రీమతి కొమలి ఈ సభా వేదికకు నిర్ణయించారు. వాటకవంశ కార్యదర్శి శ్రీ యం వి కర్మ వందన సమర్పణ చేశారు.

అణ్వాయుధ ప్రయోగం: విద్యార్థుల వ్యతిరేకత

73 నిమిషాల పికెటింగ్

[illegible] అక్టోబరు 11

[illegible] విద్యార్థులు అణ్వాయుధ ప్రయోగాలను నిషేధించాలనే నినాదాలతో పార్లమెంటు హిల్ వద్ద 73 గంటలు పికెటింగ్ జరిపారు. 73 పెక్షన్లు మోస్తూ ప్రార్థన చేశారు.

ఈ 73 విషయమై ప్రస్తావిస్తూ అ దళ ప్రతినిధి 1945 లో హిరోషిమాలో అణ్వాయుధం ప్రేలినప్పుడు 73 వేల మంది మరణించారనీ వారికి సానుభూతిగా ఇది గ్రహించామనీ అన్నారు.

ప్రొద్దుటూరులో వ్యష్టి పారిశ్రామిక వాడ

హైదరాబాద్ అక్టోబరు 10

పరిశ్రమల శాఖ జాయింటు డైరెక్టరు శ్రీ జె. శ్రీరామమూర్తి ప్రొద్దుటూరు లఘు పరిశ్రమదారుల సమావేశంలో వ్రసంగిస్తూ, ఒక సహకార ప్రైవేటు పారిశ్రామిక వాటికను ప్రొద్దుటూరులో నిర్మించేందుకు వ్రభుత్వం రు 2 67 లక్షలు మంజూరు చేసినదని అన్నారు. జిల్లా కలెక్టరు సమావేశానికి అధ్యక్షత వహించారు పరిశ్రమల అసిస్టెంటు డైరెక్టరు శ్రీ యస్ వి. నాగేశ్వరరావు సమావేశంలో వ్రసంగిస్తూ యీ పారిశ్రామిక వాటిక భవనాల నిర్మాణం డిసెంబరులో ప్రారంభిస్తారని, 1962 సంవత్సరం అఖరుకు నిర్మాణం పూర్తయి పని ప్రారంభిస్తుందని వెల్లడించారు. కడపలో నిర్మింపబడుతున్న పారిశ్రామిక వాటిక భవనాల నిర్మాణం పూర్తి అయినది సమాచార శాఖ ఈ నెలలో 15 చలనచిత్ర ప్రదర్శనలను 10 జిల్లా కేంద్రాల కార్యక్రమాలను నిర్వహించినది 40 000 మంది యీ ప్రదర్శనలను తిలకించారు.

డోర్నకంచాలలో హరిజనదినోత్సవం

తిరుపతి, అక్టోబర్, 11

దండ్రగిరిజాతు పంచాయితీ సమితి ఆధ్వర్యాన డోర్నకంచాలగ్రామంలో అదివారం హరిజన దినోత్సవం జరిగింది. ఆనందర్భంలో శ్రీ ఎస్ సుందరరామిరెడి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది

వియత్నాంకు అమెరికా పేనలగవాదా వార్త ఖండన

వాషింగ్టన్ అక్టోబర్ 10

దక్షిణవియత్నాంలో గుగిరిలాలను ఎదుర్కొనుటకుగాను అమెరికా అక్కడికి పేనలను పంపబోవటం వరియింపబడన్న వార్తను విదేశాంగ శాఖ ఖండించినది.

మరో రెండు దశాబ్దాలలో 64 లక్షల యకరాల ఎడారిభూమి సస్యశ్యామలం

రాజస్థాన్ కాల్వనీటిని విడుదల చేస్తూ ఉపరాష్ట్రపతి ప్రకటన

హనుమాన్‌సాగర్, అక్టోబర్ 11

మరో రెండు దశాబ్దాలలో అంతకాలం ఎడారిగా వుంటూ వచ్చిన 64 లక్షల యకరాల మేరభూమి రాజస్థాన్‌లో సస్యశ్యామలం అగలదని ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ భావం వెలిబుచ్చారు.

రాజస్థాన్ కాల్వ [illegible] పొగుపు లాందన ప్రాయంగా నేడు విడుదల చేసారు యీ నీరు రాజస్థాన్ కు ఉజ్జ్వల భవిష్యత్తును తెలపనున్నదన్నారు.

ఇండియా-పాకిస్థాన్ మధ్య జరిగిన సింధు నదీ జలాల పంపిణీ ఒప్పందం క్రింద నిర్మాణం జరిగిన రాజస్థాన్ కాల్వ పొడవు 650 కి.మీ. ప్రాంతం జనసాంద్రత 30 యేండ్ల సమగ్ర పథకం రూపొందించబడుతున్నదన్నారు.

చంద్రగిరిలో పారిశుద్ధ్య దినం

తిరుపతి, అక్టోబర్ 11

గాంధీ జయంతి ఉత్సవ సందర్భాన చంద్రగిరిలో పారిశుద్ధ్య దినం జరిపారు.

ఈ సందర్భంలో జరిగిన సాంస్కృతిక ప్రదర్శనంలో పాల్గొన్న మహిళా సంఘ సభ్యులకు శ్రీ టి. జి. మునిరెడి బహుమతులు పంచి ఇచ్చారు. శ్రీ ఎస్. నరసింహారెడ్డి వందన సమర్పణ చేశారు.

తెనాలిలో డివిజనల్ కంట్రోలర్‌కు పిడ్కిలు

తెనాలి, అక్టోబరు 11

రోడ్డు రవాణా సంస్థ డివిజనల్ కంట్రోలర్ శ్రీ యస్. యస్. ఏదూరి వ్రమాణస్వీకారం మీద గుంటూరు నుండి బదిలీ అయిన సందర్భంలో తెనాలి రోడ్డు ఉద్యోగులు వ్రసాంత బాలికోన్నత పాఠశాలలో విడ్కోలు సభ ఏర్పాటు చేశారు. సిబ్బందిలో సీనియారిటీ కైన శ్రీ జి. ఎస్. కర్ణకు వ్రస్థానమిచ్చారు.

ఈ సభకు కానవ సర్కిలు, పురపాలక సంఘ మాజీ అధ్యక్షుడు శ్రీ ఎ వెంకటరామయ్య అధ్యక్షత వహించారు. శ్రీ భావన్నారాయణ సభకు లకు వ్రస్థానమిచ్చారు. శ్రీ పి. సోమేశ్వరరావు వ్రసంగించారు.

విజయవాడ ఎల్. కె. మనోహర్ బృందంచే నాట్యవ్రదర్శన జరిగింది

శ్రీ భావన్నారాయణ వందన సమర్పణ చేశారు.

మహారాష్ట్రలో 225 గ్రామాలలో మిడతల దాడి

అహమ్మదాబాద్, అక్టోబరు 11

బనస్కాంత, కచ్ జిల్లాలలోని 225 గ్రామాలపై మిడతల దాడి జరిగిందనీ, మరో 225 గ్రామాలలో ఈ మిడతలు గుడు పెటాయని అధికార వ్రకటన వెలువడింది.

సేట్ బ్యాంకు సాంస్కృతిక సంఘం

సికింద్రాబాద్, అక్టోబరు 10

సేట్ బ్యాంకు సాంస్కృతిక సంఘం అధ్వర్యాన బ్యాంకు ఏజెంటు శ్రీ ఎ. యస్. రామమూర్తి గృహంలో నేడు వీణా విద్వాన్ ఆర్. కె. సూర్యనారాయణ వీణా ప్రదర్శన ఇచ్చారు రెండు గంటలపాటు ఈ కార్యక్రమం నడిచింది. విద్వాన్ శ్రీ భద్రాచారి మృదంగం వాయించారు. శంకరాభరణంలో గానంచేసిన రాగం ఆమోదంగా ఉండి ప్రేక్షకుల సమంత్రముగులను వేసింది. బాంబోలు రాగాలాపనను కూడా ప్రేక్షకులు ధనం దంచారు.

విద్వాన్ సూర్యనారాయణ అమెరికా ప్రదర్శనలలో తను కార్యక్రమాలు ఇచ్చేందుకు వెళ్ళుతున్నారు. సాంస్కృతిక సంఘం తరఫున వారికి సత్కార విధిని బహూకరించారు.

(స్వ. వి.)

15 వేల సభ్యులతో కాంగ్రెస్ సేవాదళం

సమ్మేళనానికి శ్రీ నెహ్రూచే ప్రారంభోత్సవం

బొంబాయి, అక్టోబరు 11

భారత దేశం నలుమూలల నుండి వచ్చే 15 వేల మంది కాంగ్రెస్ సేవాదళ సమ్మేళనానికి భారత ప్రధాని నెహ్రూ ఈ నెల 24న ప్రారంభోత్సవం జరుపుతారు.

లక్ష రూపాయల వ్యయంతో నిర్మాణం కానున్న సర్దార్ పటేల్ సేవాదళ భవనానికి ప్రధాన మంత్రి శంకు స్థాపన చేస్తారు

స్వాతంత్ర్యసిద్ధికి పూర్వం హిందుస్థాన్ సేవాదళంగా వ్యవహరించబడే ఈ సంస్థలో ప్రస్తుతం 110 వేల మంది సభ్యులున్నారు

అహమ్మదాబాద్‌లోని ఈ దళం వారి శిక్షణ సంస్థలో 100 మందికి ప్రధానంగా శిక్షణ యిస్తారు

అక్టోబరు 26 న ఈ సభ్యులందరూ నేషనల్ ఎక్స్‌పెస్ హైవేపై శ్రమదాన కార్యక్రమం సాగిస్తారు.

ఏలూరు హిందీ విద్యాపీఠం

పరీక్షతేదీలు

ఏలూరు, అక్టోబరు 10

హిందీవిద్యా పీఠంతరఫున 1962 పిబ్రవరి 10, 11 12 తేదీలలో పరీక్షలు జరుపబడును పరీక్షలు వదువుటకు కేంద్రములు కోరువారు 1961 నవంబరు 30 తేదీలోగా అనుమతిని కేంద్ర కార్యాలయమునుండి పొందవలెను. కేంద్రసాపిత పారములు కార్యదర్శి హిందీవిద్యా పీఠం రామచంద్రరావుపేట ఏలూరు పేరవ్రాసి తప్పందులోపున్నను

ప్రారంభం పరీక్షలనుండి ఉన్నత పరీక్షలవరకు అనుమతి పత్రములు కేంద్ర కార్యాలయము నుండి పొందవచ్చును

అనుమతి పత్రములు సాధారణముగా 10 జనవరి 1962 వరకు కేంద్ర కార్యాలయములో తీసుకొనుటకు వీలగును 20 1962 తదివరకు వ్రకటించబడును తదితర విషయములు పరీక్షా విషయావళి ద్వారా తెలుసుకొనవలెను.

ఆకాశవాణి

శుక్రవారం
13-10-61

హైదరాబాదు-ఎ

403.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 మంగళహారతి 6.35 భక్తిరంజని 6.55 వార్తలు మరి రణ 7.00 తెలుగులో వార్తలు 7.15 ఎ యస్ లక్ష్మి పోలీస్ 7.40 గాంధి మార్గము 8.00 ఆంగ్లమున వార్తలు 8.15 హిందీలో వార్తలు 8.30 హిందూస్థానీ సంగీత [illegible] 8.45 ప్రసార సమాప్తి

మ॥ 11.40 మధ్యమిక పాఠశాలలు (విజయవాడ నుండి రిలే) 12.10 మధ్యమిక పాఠశాలలు (ఉర్దూ 12.30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే) 1.00 ప్రేమలు (హిందీ) 1.30 గాత్ర సంగీతం 1.50 తెలుగులో వార్తలు 2.00 హైదరాబాదీ పిలి 2.10 ఉర్దూలో వార్తలు 2.20 హైదరాబాదీ పిలి 2.30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 6.00 సానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 వాదనలు (ఉర్దూ) 7.00 తెలుగులో వార్తలు 7.15 గాంధి మార్గము (హిందీ) 7.30 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాస్ నుండి రిలే) 9.00 ఆంగ్లమున వార్తలు 9.15 ఉర్దూలో వార్తలు 9.30 నాటిక (విజయవాడ నుండి రిలే) 9.45 టి. విశ్వనాథం ; వీణువు 11.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

40.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6.30 హైదరాబాద్ ఎ పలె 8.45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11.40 హైదరాబాద్ ఎ పలె 12.10 షేక్ హుస్సేన్ సాహెబ్: క్లారినెట్ 12.10 హైదరాబాదు ఎ పలె 1.00 పి. ఎస్ లక్ష్మి పోలీస్ 1.30 హైదరాబాదు ఎ పలె 2.00 ఎస్. సూర్యనారాయణరాజు 2.30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6.00* హైదరాబాదు ఎ పలె 6.15 గ్రామస్థుల కార్యక్రమము 7.00 తెలుగులో వార్తలు 7.15 గ్రామస్థుల కార్యక్రమము 7.30 హైదరాబాద్ ఎ పలె 9.00 ఆంగ్రమున వార్తలు 9.15 నృత్య సంగీతం విజయవాడనుండి రిలే) 9.30 హైదరాబాదు ఎ పలె 11.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.30 శుభోదయం 6.35 భక్తిరంజని (హైదరాబాదు నుండి రిలే) 6.55 ప్రసార విశేషాలు 7.00 తెలుగులో వార్తలు 7.15 హైదరాబాదు పలె 7.40 గాంధీమార్గము గాంధిజి జీవిత గాథలు 8.00 ఆంగ్రమున వార్తలు 8.15 హిందీలో వార్తలు 8.30 ప్రసార సమాప్తి.

మ॥ 11.30 రాష్ట్రగానము 11.40 మాధ్యమిక పాఠశాలలకు 12.10 ఒక్క పాట 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 కోటేశ్వర్లు ప్రకాశరావు: పోలీస్ 1.30 లలిత సంగీతం 1.50 తెలుగులో వార్తలు 2.00 ప్రసార సమాప్తి.

సా॥ 6.00 సానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 గ్రామస్థుల కార్యక్రమం 7.00 తెలుగులో వార్తలు 7.15 గ్రామస్థుల కార్యక్రమము 7.30 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాసునుండి రిలే) 9.00 ఆంగ్రమున వార్తలు 9.15 వాద్య సంగీతము 9.30 నర్తకి ఉత్తరా నాటిక 9.45 కోటేశ్వర్లు ప్రకాశరావు: పోలీస్ 10.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

జనవాణి

నేతిబీరకాయ ప్రజాస్వామ్యం

అర్యా

ప్రభుత్వం గాంధేయుల పాస్తాలలో పడి ప్రజాస్వామిక సూత్రాల మీద నడుస్తూ జాతీయీకరణ విధానాలను చేపడుతున్నదంటే ప్రజలంతో సంతోషించారు

కాని కాంగ్రెస్‌లోకి దేశద్రోహులందరికీ ప్రవేశార్హత లభించి, ప్రజాస్వామ్యం నేతిబీరకాయ పద్ధతిగా తయారుకావడంతో ప్రభుత్వం జాతీయీకరణ విధానాన్ని చేపట్టకపోతేనే బాగుండునేమో అని అందరూ భావిస్తున్నారు

అన్ని రంగాలలోనూ ప్రభుత్వం వేలుపెట్టడం ప్రజలను పూర్తిగా బానిసలుగా మార్చడమే నని కాంగ్రెస్‌ను విడిచిన పెద్ద వాయకులు చెప్పేమాట ప్రత్యక్షరం యథార్థంగానే కనిపిస్తున్నది.

ప్రభుత్వం చేపట్టనంతకాలం హాయిగా నడిచే బస్సులు పైతం ఈనాడు ప్రజల అవసరాలతో నిమిత్తం లేకుండా నడిపేవారి అదరాసుగ్రహంమీద నడుస్తున్న విషయం మీ పత్రికలో వదేపదే వ్రాస్తున్నారు. అది అధికారుల దృష్టికి తీసుకొనుటకు అనుమతి పత్రములు కేంద్ర కార్యాలయము నుండి పొందవచ్చును

అనుమతి పత్రములు సాధారణముగా 10 జనవరి 1962 వరకు కేంద్ర కార్యాలయములో తీసుకొనుటకు వీలగును 20 1962 తదివరకు వ్రకటించబడును తదితర విషయములు పరీక్షా విషయావళి ద్వారా తెలుసుకొనవలెను.

నల్లకుంట మీదుగా సిటీ బస్సులు

అర్యా

ఉస్మానియా యూనివర్శిటీ రోడ్డు మీద ఉన్న విద్యార్థులు, విద్యానగర్ లో పోతున్నారు [illegible] విద్యార్థులు అనేకంగా [illegible] నిరసనలు [illegible] ప్రభుత్వం పడుతున్నప్పుడు [illegible] నుండి [illegible] నల్లకుంట నుండి విద్యానగర్ మీదుగా తరలించి అక్కడి ఉద్యోగుల విద్యార్థుల అక్కడకు తొలగిపోతగలదని ఆశిస్తున్నాము.

హైదరాబాద్,
వి. ఆర్. భారి.

ఉపాధ్యాయులచే "వెటిచాకిరి"

అర్యా:

మాధ్యమిక పాఠశాల ఉపాధ్యాయులకు బేసిక్ విద్యాలో వ్యవస్థాపక శిక్షణ తరగతులు ఈ నెల 8 వ తేదీ నుండి ప్రభుత్వం 22 వ తేదీవరకు నిర్వహిస్తున్నది ఇదివరలో ఇటువంటి తరగతులు రెండు పర్యాయములుగూడా శలవలలో నేజరిగినాయి ఈ శిక్షణ తరగతుల కొరకు ఉపాధ్యాయులను బలవంతంగా శలవలలో ప్రభుత్వం పనిచేస్తున్నది. వేరే పాఠశాలల ఉపాధ్యాయులు శలవలను సంతోషంగా గడుపుతుంటే బేసిక్ శిక్షణా కేంద్రాల ఉపాధ్యాయులు అదనపు ప్రతిఫలము లేకయే "ఎటి చాకిరి" చేయవలసి వస్తున్నది ఈ అన్యాయాన్ని ప్రభుత్వ పరిశీలిస్తుందా ?

ధనిక

పశ్చిమ బెర్లిన్‌కు పోలీసుల తరలింపు

తూర్పు జర్మనీ నిరసన

బెర్లిన్ అక్టోబర్ 11

పశ్చిమ జర్మనీనుంచి పశ్చిమ బెర్లిన్‌కు పోలీసుదళాలను తరలించడానికి నిశ్చయించిన బ్రిటిష్, ఫ్రెంచి అమెరికా ప్రభుత్వాల నిర్ణయానికి తూర్పు జర్మనీ నిరసన తెలిపింది.

సహకార సేద్యం గాంధీసిద్ధాంతంకాదు

స్వతంత్ర పార్టీ విమర్శ

హైదరాబాదు, అక్టోబరు 11

సహకార వ్యవసాయము, పరిశ్రమలపై, ఆహార పదార్థాలపై ప్రభుత్వ యాజమాన్యము గాంధీయ సిద్ధాంతాలకు విరుద్ధమని, అన్ధ్రమండల స్వతంత్రపార్టీ అధ్యక్షులు తమ వ్రసంగంలో తెలిపారు.

[illegible] తమ ప్రసంగంలో ఇంకా [illegible] అన్నారు: "జాతీయ పతకాలను [illegible] అందుకోకుండా, ముందు [illegible] ఎంత [illegible] ముందుకు నడుపుదాం".

ఈ సంవర్శంలో [illegible] పాల్గొన్నారు.

[illegible]

హైదరాబాద్‌లో స్వతంత్ర పార్టీ సభ

హైదరాబాద్, అక్టోబర్ 11

తమిళనాడు స్వతంత్ర పార్టీ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ రత్నస్వామి బరోడా నుండి తిరిగివస్తూ హైదరాబాద్‌లో ఈ నెల 15న బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

ఈ మహాసభ ప్రతాపగిరి కోటిలో జరుగుతుంది అదేరోజు ఉదయం 9 గంటలకు రాష్ట్రపతి రోడ్డులోని స్వతంత్ర పార్టీ కార్యాలయంలో కార్యకర్తలసమావేశంలోకూడ అయన ప్రసంగిస్తారు.

స్వతంత్రప్రతిపత్తికి భంగం లేకుండా అరబ్ దేశాల సమాఖ్య

వివిధ దేశాధిపతులకు సిరియా ప్రధాని కుజ్బరీ సూచన

డెమాస్కస్, అక్టోబర్ 11

అరబ్ దేశాల స్వతంత్ర ప్రతిపత్తికి భంగం లేకుండా అరబ్ దేశాల సమాఖ్య ఏర్పడటం అవసరమనీ సిరియా ప్రధాని కుజ్బరీ నేడు సోదర అరబ్ దేశాలకు ఒక సూచన గావించారు.

వివిధ అరబ్ దేశాధిపతులకు ఒక విజ్ఞప్తి చేస్తూ కుజ్బరీ యీ సమాఖ్య అవశ్యకత గురించి యిలా పేర్కొన్నారు.

"రాజ్యాంగ వికేంద్రీకరణ, వివిధ దేశాల రాజకీయ స్వాతంత్ర్య ప్రతిపత్తికి భంగంలేని విధంగా అరబ్ దేశాలన్ని ఏకంగావాలి దానికి యీ సమాఖ్య సాధనం కాగలదు"

గ్రామాలలో స్థూళ్ల నిర్మాణానికి ప్రజల తోడ్పాటు

న్యూఢిల్లీ, అక్టోబరు 11

ఇంచుమించు అన్నిరాష్ట్రాలలోను కేంద్ర పాలిత ప్రాంతాలలోను ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో పాఠశాలల భవన నిర్మాణానికి ప్రజలు అనేక విధాలుగా ఎంతో తోడ్పడ్డారు. ప్లానింగు కమీషనుకు రాష్ట్ర ప్రభుత్వాలు అందచేసిన వివరాలనుబట్టి, ఉదాహరణకు రాజస్థాన్‌లో మొత్తం 4585 ప్రాథమిక పాఠశాలా భవనాలను నిర్మించగా, ప్రజలు భూదాన శ్రమ దానాల రూపంగాను, నిర్మాణ సామగ్రి సరఫరా రూపంగాను అందుకైన మొత్తం వ్యయంలో నూటికి సుమారు 89 వంతులు భరించినట్లు తెలుస్తున్నది ఒరిస్సాలో ఇలాంటి వివరాలు ఇవ్వడం మూలంగా అనేకసందర్భాలలో ప్రాథమిక పాఠశాలల నిర్మాణానికి భారీఎత్తున గ్రాంటు ఇవ్వవలసిన అవసరం తప్పింది. ఇక ఆంధ్రప్రదేశ్‌లో నిర్మాణ వ్యయంలో మూడవ వంతు ప్రజలు భరించారు. ప్రజల వివరాలు అనేక ఇతర రూపాలలోనూ లభించాయి.

[illegible] గ్రామీణుల స్వంతం అనే నినాదం వ్యాపించడంతో, ప్రజలు గడియారాలు, పటాలు, కుర్చీలు, బెంచీలు వంటి రకరకాల సామగ్రిని విరివిగా వివరాలు ఇవ్వడం ప్రారంభించారు. ఉపాధ్యాయులు తలిదండ్రులు సమావేశాలు జరిపి, పాఠశాలకు వస్తు సామగ్రిని సరఫరా మొదలు, కటకాలకు మరమ్మత్తులు చేయడం వరకు రకరకాల పథకాలు చిన్నవీ పెద్దవి కొనసాగించారు. ఇలాంటి పథకాలకి మొత్తం రూ. 600 లక్షలు ఖర్చు కాగా, అందులో రు. 395 లక్షలు నగదు రూపంగా అయితేనేం, చిల్లర వస్తువుల రూపంగా అయితేనేం, ప్రజల వద్దనుంచి వసూలు అయింది దీనికితోడు విద్యార్థులను బడులలో విరివిగా చేర్చే ప్రయత్నంలో కూడా ప్రజలు ఎంతో తోడ్పడ్డారు, ఒక్కరులో ఒక్క సంవత్సరంలో 40 000 బాలికలను బళ్లలో చేర్చారు. అమరు సంవత్సరంలో కొత్తగా చేర్చిన బాలికల సంఖ్య 1 69 లక్షలకు పెరిగింది. కొత్తగా బళ్ళలో చేర్చిన మగపిల్లలు అడపిల్లల సంఖ్య సుమారు 1 39 లక్షలనుండి 5 లక్షలకు పెరిగింది. రాజస్థాన్‌లో ప్రాథమిక పాఠశాలలో ఏటా కొత్తగా చేరే పిల్లల సంఖ్య 70 000 నుంచి 1 58 లక్షలకు పెరిగింది.

మద్రాసు రాష్ట్రంలో పాఠశాలలలో మధ్యాహ్నం పూట పిల్లలకు భోజన వసతి ఏర్పాటు చేసే కార్యక్రమానికి స్థానికంగా ప్రజల నుంచి ఎంతో మద్దతు లభించింది. ఇతర రాష్ట్రాలలోకూడా ఇలాంటి పథకాలను ప్రారంభిస్తున్నారు. పేద ప్రజలు పిల్లలుబళ్లలో విరివిగా చేరగలందులకై బీహారు మద్రాసు పుదుచ్చేరిలలో వారికి ఉచితంగా పుస్తకాలు జిలకలు, పెన్సిళ్లు, వస్త్రాలు సరఫరా చేయడం మొదలు పెట్టారు. మద్రాసు రాష్ట్రంలో యూనిఫారంలు దానంచేసే కార్యక్రమాన్ని వక్ఫ్ దానాన్ని కూడా ప్రోత్సహిస్తున్నారు

చంద్రిగ హత్యకేసు

ముద్దాయిల జమీను దరఖాస్తుల తోసివేత

వరంగల్, అక్టోబరు 11

బోట్ల చంద్రిగ హత్యకేసులోని ముద్దాయిలు జామీనుకు సమర్పించుకొన్న దరఖాస్తులను మేజిస్ట్రేటు తోసి వుచ్చారు. నుయ్యాడా పోలీసుల అధీనంలో ఉండగా గత ఏప్రిల్, 24న చంద్రిగ హత్య జరిగింది. ఈ కేసులో 7 గురు పోలీసు అధికారులపై కూడా అభియోగం మోపబడింది.

ఆంధ్ర మహిళా సభ భవనాలు

22 వ తేదీన నగరంలో ముఖ్యమంత్రిచే శంకుస్థాపన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 11

అడిగెమెల్‌లో ప్రభుత్వం కేటాయించిన వాలుగు ఎకరాల భూమిలో నిర్మించనున్న ఆంధ్ర మహిళా సభ భవనానికి అక్టోబర్ 22 వ తేదీనాడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య శంకుస్థాపన చేస్తారు. అఖిలభారత చేతివృత్తుల బోర్డు అధ్యక్షురాలు శ్రీమతి కమలాదేవి చట్టోపాధ్యాయ అదేరోజున మహిళలకు శిక్షణ నిచ్చే ప్రాంతీయ చేతి వృత్తుల శిక్షణ సంస్థ భవనానికి శంకుస్థాపన చేస్తారు ఆంధ్ర మహిళాసభ నిర్వహిస్తున్న ఈ సంస్థ ప్రస్తుతం బర్కత్‌పురాలో ఉన్నది. మహిళా సభవారు నగరంలో ఒక మహిళల హాస్టల్ ను కూడా నిర్వహిస్తున్నారు.

నగరంలో శ్రీ కొత్త రఘురామయ్య

హైదరాబాదు: అక్టోబర్ 11

ప్రస్తుతం నగరంలో రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కె రఘురామయ్య నేడు ఎ. ఒ. పి. కేంద్రాన్ని ఇ ఎమ్ ఇ హెడ్‌క్వార్టర్స్ టెక్నికల్ సర్వీసెస్ గ్రూప్‌ను సందర్శించారు

రాత్రి అయన నిజాంకాలేజి అర్ట్స్ విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం నిస్తారు

శేషాచారికి విచారణకమిషన్‌ల చట్టంక్రింద విశేషాధికారాలు

చేనేత సంఘం వ్యవహారాలపై దర్యాప్తులో చిక్కుల నివారణకు చర్య

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 11

ఆంధ్ర చేనేత సహకార సంఘ వ్యవహారాలపై విచారణ జరపటానికి నియమితులైన శ్రీ శేషాచారికి విచారణ కమిషన్ చట్టం క్రింద సంపూర్ణాధికారాలు కల్పించబడుతున్నాయి.

[illegible] విచారణ నిరాటంకంగా కొనసాగటానికి గాను అయన [illegible] సమాచారాన్ని అందజేయటంలో ఎర్పడ్డ చిక్కులను తొలగించటానికి ఈ చర్యగైకొన బడుతున్నట్టు తెలుస్తున్నది.

ప్రాగాటూల్స్ జనరల్ మేనేజర్‌కు వీడ్కోలు విందు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబరు 11

ప్రభుత్వరంగానికి చెందినపరిశ్రమలలోని కార్మికుల, పరిపాలక వర్గాల లక్ష్యాలు ఒక్కటే కనుక ఇరువర్గాలవారూ కలసికట్టుగా సామరస్యంతో పనిచేయడానికి అనంతవాకాశాలున్నాయని ప్రాగాటూల్సు కార్పొరేషన్ జనరల్ మేనేజర్ శ్రీ బి. వెంకటరామన్ అన్నారు. కార్మికుల వ్యవహారాలలో రాజకీయ పక్షాలు జోక్యం కల్పించుకోవడం మానేంత వరకూ ఈ సామరస్యం కుదురదన్నారు.

పెర్సి హోటల్‌లో శ్రీ వెంకట్రామన్ గౌరవార్థం ప్రాగాటూల్స్ సిబ్బందివారు ఒక వీడ్కోలు విందు చేశారు. శ్రీ వెంకటరామన్ త్వరలోనే వదవీ విరమణ చేయనున్నారు.

అర్థిక సలహాదారు శ్రీ టి అదికేశయ్య, అధీను సూపరింటెండెంట్ శ్రీ రాములు, వర్క్స్ మానేజర్ శ్రీ ఆర్. సుందరాచార్లు, శ్రీ వెంకట్రామన్ గుణగణాలను ప్రస్తావిస్తూ ప్రసంగించారు శ్రీ రాయిజా వందన సమర్పణ చెప్పారు.

కొండ్లా ఓడరేవుకు నీటిసరఫరా

రాజకోట, అక్టోబరు 11

కాండా ఓడరేవుకు, యిక్కడ యేర్పరచ దలచుకొన్న స్వచ్ఛంద వాణిజ్య మండలం దృష్టిలో ఉంచుకుని, నీటి సరఫరా చేసేందుకు రెండు పెద్ద పథకాలను అమలులో పెట్టేందుకు ప్రభుత్వంనిర్ణయించింది ఒక పథకం ప్రకారం దుదాయ్ గ్రామంవద్ద నాలుగు ట్యూబుబావుల్ని త్రవ్వడం జరుగుతుంది. ఇది ఓడరేవుకు 24 మైళ్ళ దూరంలో ఉండి దినానికి 1 000 000లా గాలన నీటిని సరఫరా చేస్తుంది మరొక పథకం ప్రకారం టప్పార్ నదిపైన కాండ్లాకు 15 మైళ్ళ దూరంలో ఒక ఆనకట్ట నిర్మించాలి ఇది తరవాత చేస్తారు. పరిశీలన కార్యక్రమం యీవిషయంలో త్వరలోనే ప్రారంభిస్తారు.

నవరాత్రికి ప్రత్యేక రేడియో కార్యక్రమాలు

హైదరాబాదు, అక్టోబర్ 11

ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం వారు నవరాత్రి ఉత్సవాల సందర్భంలో అనేక కర్ణాటక సంగీత కార్యక్రమాలను ప్రసారం చేయనున్నారు.

అక్టోబరు 18 వ తేదీ రాత్రి 9 45 గంటలకు హైదరాబాదులోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ కార్యాలయంలో శ్రీ టి. విశ్వనాథన్ ఫ్లూట్ (వేణువు) కచ్చేరీ, శ్రీ టి. రంగనాథన్ మృదంగం వాయిస్తారు. అక్టోబర్ 19 వ తేదీ రాత్రి 9-45 గంటలకు హిమాయత్‌నగర్‌లోని ఉర్దూ హాలులో శ్రీ హాలేటి వెంకటేశ్వర్లు గాత్ర సంగీత కచ్చేరీ. పక్కవాయిద్యాలు శ్రీ అన్నవరపు రామస్వామి, వయొలిన్., శ్రీ దండమూడి రామ మోహనరావు, మృదంగం. అక్టోబరు 16 వ తేదీ రాత్రి 7.30 గంటలకు భద్రతాబాద్‌లోని ఇనిస్టిట్యూటు ఆఫ్ ఇంజనీరు భవనంలో శ్రీ వింజమూరి వరదరాజయ్యంగార్ అధ్యక్షతన క్రింద ఆకాశవాణి వాద్యబృందం కార్యక్రమం. తరవాత శ్రీ రంగం గోపాలరత్నం గాత్రకచ్చేరీ, పక్కవాయిద్యాలు శ్రీ వేతి శ్రీరామశర్మ వయొలిన్, శ్రీ అప్పూరి వెంకటేశ్వరరావు అక్టోబరు 17 వ తేదీరాత్రి 9-30 గంటలకు ఆకాశవాణి హైదరాబాదు కేంద్రంలో శ్రీ వాసా కృష్ణమూర్తి వీణకచ్చేరీ, పక్కవాయ్యద్యం శ్రీ వి. కమాలాకరరావు, మృదంగం అక్టోబరు 18 వ తేదీ రాత్రి 9.45 గంటలకు హిమాయత్ నగర్‌లోని ఉర్దూ హాలులో శ్రీ ద్వారం వెంకటస్వామి వాయిదు శ్రీ ద్వారం వత్సవారాయణరావుగారి మొలిన్ కచేరీ పక్కవాయిద్యాలు శ్రీ వెలూరు రామభద్రన్ మృదంగం ఆర్. ఎన్ కృష్ణమూర్తిరావు. ఘటం.

"ససురాల్" చిత్రం రజతోత్సవం

హైదరాబాద్, అక్టోబర్ 11

వ్యాపారి ప్రొడక్షన్స్ వారి "ససురాల్" హిందీ చిత్రం రజతోత్సవం హైదరాబాదు రాయల్ టాకీసులో నేడు జరిగింది. ఈ సందర్భంలో ఏర్పాటు చేసిన సమావేశానికి కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు అధ్యక్షత వహించారు. ప్రసిద్ధ ప్రొడక్షన్స్ మేనేజర్ శ్రీ పిక్చర్స్ కలిసి ఈ సందర్భంలో సినిమాహాలు సిబ్బందికి ఒక వెండి పతకం బోనస్‌గా ఇచ్చారు ఈ చిత్రం 25 వారాలు పూర్తిచేసుకొని ఇంకా విజయవంతంగా నడుస్తున్నది.



మదరాసులోను, పూనాలోను పనిచేయటానికి వచ్చినమిచిగన్ స్టేట్ యూనివర్సిటీ ఇంజనీరింగ్ ప్రొఫెసర్బృందం నాయకుడు లియోఎన్ నాక్స్‌టైన్ గిండీ ఇంజనీరింగ్ కాలేజీలో (మదాసు) తమ పదవిని స్వీకరించటానికి బృందంనిర్వహణాధికారి జాన్ డి. పింగల్టన్‌తోకలసి మదరాసు వచ్చినప్పుడు తీసిన ఫోటో

వచ్చే ఎన్నికలను సవాలుగా పరిగణించి పోటీ చేస్తాం

జనసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఉపాధ్యాయ ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 11

వచ్చే ఎన్నికలను ఒక సవాల్‌గా పరిగణించి విజయాన్ని చేపట్టడానికి జనసంఘం కృషిచేస్తుందని భారతీయ జనసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ హైదరాబాద్ జనసంఘం కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

కుయక్షేత్ర సంగ్రామాన్ని గుర్తుకు తెచ్చుకోండి పాండవుల సంఖ్యలో బలం తక్కువే అయినా ప్రతి కష్టనష్టాలను వారి ఆచార్యుడైన ద్రోణాచార్యుణ్ని ఎదుర్కొనవలసి వచ్చింది అర్జునుడు విజయలక్ష్మిని చేపట గలాడు అయన విజయానికి కారణం నైతికశక్తి" అని అయన కార్యకర్తల నుద్దేశించి ఉద్బోధించారు.

శ్రీ ఉపాధ్యాయ తమ ఆంధ్రదేశ పర్యటనను విశాఖపట్నం నుంచి ప్రారంభించారు రేపు వరంగల్‌ను సందర్శించడంతో అయన పర్యటన ముగుస్తుంది ఆంధ్రప్రదేశ్‌లో జనసంఘానికి ఆదరణ "బాగానే వుంది" అని అయన అన్నారు 250 లోకసభ స్థానాలకూ, 1400 శాసనసభ స్థానాల [illegible] పోటీ చేసుందదన్నారు.

శ్రీ నెహ్రూతో పోటీచేయడానికి జనసంఘం ఒక అభ్యర్థిని నిలబెడుతుందా అని ఒక విలేఖరి ప్రశ్నించగా "బహుశా" అని శ్రీ ఉపాధ్యాయ జవాబిచ్చారు ఉత్తర బొంబాయి నియోజక వర్గాన్నుంచి కూడా జనసంఘ అభ్యర్థిపోటిచేస్తారనీ శ్రీకృపాలనీ కనుక పోటిచేయాలని నిరయించుకుంటే జనసంఘం అభ్యర్థి పోటి చేయడం మానివేస్తారనీ అయన అన్నారు.

"శ్రీ కృపలానీకు వ్యతిరేకంగా అభ్యర్థిని నిలబెట్టాలని జనసంఘం ఎందుకు పట్టుపట్టుతున్నదని ఒక విలేఖరి ప్రశ్నించగా అయన ఇలా జవాబిచ్చారు: భారత రాజకీయ రంగం నుంచి శ్రీ కృపలానీ నిష్క్రమించాలని మేమంతా వాంఛిస్తున్నాం. భారత దేశానికి అయన ఏవిధంగాను తోడ్పడలేదు పైగా ఈ దేశం విధానాలను తప్పుడు మార్గం పటించారు".

జనసంఘ ఎన్నికల ప్రణాళిక తయారయిందనీ కేంద్ర కార్యవర్గం ఆమోదించిందనీ నవంబర్ 13, 14 15 తేదీలలో వారణాశిలో జరిగే జనసంఘం సర్వసభ్య సమావేశంలో నివేదిస్తారనీ అన్నారు

కాశ్మీర్ సమస్యను గురించిన మరొక ప్రశ్నకు సమాధానంగా, రాజ్యాంగంలోని 370 నిబంధనను రద్దు చేయాలని తదితర రాష్ట్రాల వలెనే జమ్ము కాశ్మీర్‌ను కూడా భారత దేశంలో విలీనం చెయ్యాలనీ అన్నారు

భవిష్యత్తులో ఎప్పుడైనా పాకిస్తాన్ భారతదేశాలు విలీనం అవ్వాలని [illegible] కోరుతున్నారా అని [illegible] గా ఇవి విరివి విలీనం అయి తీరవలసిందే. కాని ఎప్పుడో నేను చెప్పజాలను అని శ్రీ ఉపాధ్యాయజవాబిచ్చారు.

పంజాబీసుబా సమస్య సమసినట్టే

పంజాబీసుబా సమస్య సమసిపోయినట్టుగా పరిగణించవచ్చునని భారతీయ జనసంఘం ప్రధానకార్యదర్శి శ్రీ దీనదయాల్ ఉపాధ్యాయ నేడిక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రకటించారు.

ప్రాంతీయ సంఘాలను రద్దు చేయాలన్న మేము కోరుతున్నామన్నారు.

బీహార్ వరదబాధితులకు ఉదారంగా విరాళాలు

రాష్ట్రముఖ్యమంత్రి, గవర్నర్ విజ్ఞప్తి:

పాట్నా, అక్టోబరు, 11

బీహార్ రాష్ట్రగవర్నర్ సహాయనిధికి ఉదారంగా విరాళాలివ్వమని ప్రజలను బీహార్ గవర్నర్ డాక్టర్ జకీర్ హుసేన్, ముఖ్యమంత్రి పండిట్ వినోదానంద్ ఝా విజ్ఞప్తి చేశారు.

వారు నేడు ప్రజలకు జారీచేసిన విజ్ఞప్తిలో ఇలావుంది. సెప్టెంబర్ 30 అక్టోబరు 5 ల మధ్య బీహార్‌లోని అనేక జిల్లాలలో కుంభవృష్టి కురిసింది అనేకనదులు పొంగి వరదలు వచ్చాయి. మాంఖిర్ 35 గంటలలో 60 సెంటిమీటరు వర్షం కురిసింది జనసమ, ఆస్తినష్టం విపరీతంగా జరిగాయి. వేలాది ఇళ్లు కూలిపోయాయి [illegible] లాది ప్రజలు నిరాశ్రయులై పోయారు. బరగీపూర్ డామ్‌కు గండ్లు పడ్డాయి అనేక గ్రామాలు జలమయమై పోయాయి

"నిరాశ్రయులకు పునరావాసం కల్పించడానికి వరద బాధిత ప్రాంతాలలో సాధారణ పరిస్థితి నెలకొనేటట్టు చేయడానికి వివరితమైన కృషి చేయవలసి వుంటుంది.

సహాయక చర్యలను వీలైనంత త్వరగా సమర్థంగా ప్రభుత్వం తీసుకొన్నది.

అనేక అనధికారసంస్థల సభ్యులు కూడా ఈ కృషిలో తోడ్పడుతున్నారు.

"ఈ కృషే కాక ప్రజాసహకారం కూడా లభ్యం కావాలి ఒక్క బీహార్ ప్రజలే కాక యావద్భారత దేశ ప్రజలు ఉదారంగా విరాళాలిస్తారని విశ్వసిస్తున్నాం".

వరదలు వచ్చి 10 రోజులు గతించి పోయినా బీభత్సం వివరాలు పూర్తిగా తెలియరావడం లేదు మోకామ్‌లో ముగ్గురు, బార్‌లో ఒకరు మాత్రమే మరణించారని అధికార వార్తలు జిల్లా న్యాయాధికారికి నేడు అందిన వార్తలను బట్టి మృతులు 24 మందిదాకా వుంటారని తెలుస్తున్నది.

పాహాబాద్ జిల్లాలో నాలుగవ పర్యాయం వచ్చిన వరదలలో 360 చదరపు మైళ్ళ ప్రాంతం జలమయమై పోయిందని బీహార్ అసెంబ్లీలోని పి. యస్. పి నాయకుడు శ్రీ రామనాథ్‌తివారి పి. టి. ఐ విలేఖరికి తెలియజేశారు.

పేరుమోసినదొంగ సద్రుద్దీన్ అరెస్టు

బొంబాయి వర్తకుని కూతురును లేవదీసుకు వచ్చిన వ్యక్తి

హైదరాబాదు అక్టోబరు 11

జంట నగరాలలోని వివిధ వాడలలో 18 దొంగతనాలు చేసిన యువ దొంగల ముఠాను పోలీసులు నేడు అరెస్టు చేశారు

ఈ ముఠాలో అందరికన్న పెద్దవాడైనసద్రుద్దీన్‌ను నగరమేజిస్ట్రేటు నేడు జుడిషియల్ కస్టడీకి పంపించారు. వాని తమ్ముడికేసు నుబాల నేరస్థుల కోర్టు విచారిస్తుంది ముఠాలో మూడవ సభ్యుడు వారిపోయాడు

కొంతకాలంగా పోలీసులు వెతుకుతున్న బొంబాయి దొంగ ఈ సద్రుద్దీన్

కలకత్తా అహమదుహమద్ వాడియాడ్. బొంబాయి పోలీసులు కూడా వారి ప్రాంతాలలో జరిగిన అనేక దొంతనాలకు గాను వీని కోసం వెతుకుతున్నారని తెలుస్తున్నది

బొంబాయికి చెందిన ఒక వర్తకుని కూతురును లేవదీసుకొనివచ్చి ఆమె వద్దనుంచి 10 వేల రూపాయలను స్వాహాచేసినందుకు బొంబాయి పోలీసులు వీనికోసం వెతుకుతున్నారు. ఆ వర్తకుని కూతురుతో పాటుకి ఒక కూతురుకూడా కలిగినది బొంబాయి నుంచి ఒక పోలీసు అధికారి ఇటీవలి వచ్చి ఆమెను ఎపిబిడ్డను తీసుకొని వెళ్లి తలిదండ్రులకు అప్పగించారు.

మతకల్లోలాల అణచివేతకుచర్యలు

(1వ పేజీ తరువాయి)

జరుపుతూనే ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవసరమనుకుంటే తాము కల్లోలిత ప్రాంతాలలో పర్యటన జరపగలమని కూడా శ్రీ శాస్త్రి వారికి చెప్పారట

శ్రీ శాస్త్రి వారంరోజుల అలహాబాద్ పర్యటనపై నేడువెడుతున్నారు 19 వ తేదీన తిరిగి వస్తారు.

రాష్ట్రంలో పరిస్థితి అదుపులో పెట్టడానికి కేంద్రం చేయవలసిన సహాయం ఏవైనా ఉంటే శ్రీ శాస్త్రి తెల్పమన్నారు.

కర వస్త్రాల ప్రతిరణ తప్పకు సమాచారాన్ని ప్రచారం చేయటం వరద్వేషాన్ని రెచ్చ గొటడం మొదలగు వాటిని నిషేధించటానికి అధికారాలిచ్చే ఐ. పి. పి 99-వ. 295- వ 107 110 సెక్షన్‌లను వినియోగించుకోవాలని ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని కూడా ఉపయోగించుకోవాలని కేంద్రం సలహా ఇచ్చినది.

క్రీడాభూమి

డి. సి. ఎం. ఫుట్‌బాల్ :

హైదరాబాద్ పోలీసుజట్టు సెమిఫైనల్స్‌కు రాక

న్యూఢిల్లీ అక్టోబరు 11

డి.సి.ఎం ఫుట్‌బాల్ టోర్నమెంటులో నేడు హైదరాబాదు సెంట్రల్ పోలీసులైన్స్ జటు ఫైనూర్ 11 జటును వరుసగా రెండు గోళ్లు చేసి ఓడించి సెమిఫైనల్స్‌కు వచ్చినది

కార్పొరేషన్ స్టేడియంలో జరిగిన వీరి ఆటలో రెండు గోళ్లు కూడా ఇంటర్వల్ కన్నా ముందే అయినవి

మరో న్యూఢిలీలో కలకత్తాకు చెందిన మహమ్మడన్ స్పోర్టింగ్ జటు అలహాబాద్‌కు చెందిన జారిటేన్ అసోసియేషన్ జటుపై 3 0 స్కోర్‌తో గెలుపు సాధించిన తొలి జాతీయ క్వార్టర్ ఫైనల్‌ను చేరుకొన్నది

హైదరాబాద్ పోలీసు జటు సాటిలేనిదే అయినప్పటికి ఫైనూర్ జటు గాళ్లు వారిని అంత సులభంగా వదలలేదు అయితే వారి డిఫెన్స్ ఎంత పకడ్బందీగా ఉన్నప్పటికి వారి పార్శ్వపు ఏ మాత్రం ప్రతిభ చూపించ నందున ఆట ఆ పాంతం డిఫెన్స్‌తోనే సాగినది.

ఇప్పుడు సెమిఫైనల్స్‌లో హైదరాబాదు జటు కాల్టెక్స్ జట్టుతో ఆడుతుంది.

* * *

కళింగ కప్ పోటిలో కలకత్తా జటు గెలుపు

కటక్, అక్టోబరు 11

బారాబతి స్టేడియంలో జరుగుతున్న కళింగ కప్ ఫుట్‌బాల్ టోర్నమెంటులో కలకత్తా స్పోర్టింగ్ యూనియన్ జటు మద్రాసు త్యాగరాయ నగర్ స్పోర్ట్స్ క్లబ్‌ను ఒకే ఒక గోలుతో ఓడించినది ఈ గోలు కూడా ఆట ముగియటానికి కొంచెం ముందు సాధింప బడింది.

వారణాసి అక్టోబర్ 11

భారతీయ జన సంఘంకు చెందిన సర్వ ప్రతినిధి సభ నవంబర్ 12 నుంచి 15 వరకూ ఇక్కడ జరుగుతుంది. కార్యవర్గ సమావేశం నవంబర్ 11, 12 తేదీలలో జరుగుతుంది.

వార్షల్ చెన్ యూ ప్రకటన

(1వ పేజీ తరువాయి)

అందువలన వక్తిగత అభిప్రాయాలను మాత్రమే తాను వెలిబుచ్చగలనని అయన అన్నారు.

ఏ వ్యక్తి పాదన అమలుకైనా అమెరికాయే ముందుగా పూనుకోవాలని చైనా భావిస్తున్నదని చైనాయే పూనుకోవాలని కనుక అమెరికా భావిస్తూ వుంటే మేము లొంగిరావాలని వాంఛిస్తున్నటి అవుతుందనీ అన్నారు

"గత నూరు సంవత్సరాల నుంచీ అనేక పర్యాయాలు మేము లొంగిపోయాము అది ఇప్పుడు సంభవించదు ఎవ్వరికీ లొంగివుండ వలసిన అవసరం మాకులేదు" అని మార్షల్ చెన్-ఇ స్పష్టీకరించారు. అయన ఇంకా ఇలా అన్నారు:

"విదేశాంగ మంత్రుల సాయిలో తగిన ఏర్పాటు చేసుకోకుండా ఈ దళలో శిబిరాగ్ని సమావేశాలు జరుపడం వలన ఒనగూడే ప్రయోజనమేమీలేదు.

"చైనా కూడా అణుబాంబులను తయారు చేయగల్గితే ఏమవుతుంది అని పశ్చిమ రాజ్యాలు అందులోనూ ప్రత్యేకంగా అమెరికా ఆందోళన చెందుతున్నాయని మాకు తెలుసు. చైనా కూడా అటం బాంబులను తయారు చేయగల్గితే మరోయుదం సంభవించే అవకాశాలు తక్కువవుతాయి కొన్ని అగ్రరాజ్యాల వద్దనే అణుబాంబులుండడం వలన ఈ ప్రమాదం ఏర్పడుతున్నది."

లాసోస్ సమస్య కనుక పరిష్కారం కాకపోతే ఆ ప్రాంతంలో యుదం ప్రజ్వరిల్లే ప్రమాదంవున్నదని శ్రీ చెన్ఇ హెచ్చరించారు.

పర్లి వెజానాథ్ సెక్షన్‌లో కొన్నిరైళ్ళు రద్దు

హైదరాబాద్, అక్టోబర్ 11

[illegible] పర్లి వెజానాథ్ మధ్య రైలు పటాలు కుంగి [illegible] నందున విశాఖపట్నం, పర్లివెజానాథ్ సెక్షన్‌లో కొన్ని రైళ్ళను రద్దుచేసినట్టు సెంట్రల్ రైల్వే అధికారులు నేటి సాయంకాలం ప్రకటించారు.

ఆ రైళ్ళు ఇవి: పర్లినుంచి బీదర్ వెళ్ళే రైలు, బాల్కా నుంచి పర్లి వెళ్ళేరైలు మహమ్మదాబాద్ నుంచి బీదర్ వెళ్ళే రైలు.

ఆంధ్రప్రదేశ్ కన్నడ సాహిత్య సమ్మేళనం

హైదరాబాద్, అక్టోబరు 11

ఆంధ్రప్రదేశ్ కన్నడ సాహిత్య సమ్మేళనానికి అక్టోబరు 14 వ తేదీ సాయంకాలం 6 గంటలకు లింగంపల్లిలో వ్యవసాయ హైస్కూలులో విద్యామంత్రి శ్రీ ఎస్ బి పి పటాలిరామారావు ప్రారంభోత్సవం జరుపుతారు.

ప్రత్యేకప్రీ ఇంజినీరింగు పరీక్ష

న్యూఢిలీ, అక్టోబరు 11

భారత ప్రభుత్వం తాలూకు ప్రీ ఇంజినీరింగు పరీక్షల బోర్డు ఉత్తీర్ణులుకాని, కొన్ని పాఠాలు వున్న వారికి 1961 అక్టోబరు 28 నుంచి ప్రత్యేక ప్రీఇంజినీరింగు పరీక్షలను నిర్వహిస్తారు. ఆ పరీక్షలకుహాజరుకాగోరు అభ్యర్థులు నిర్ణీత దరఖాస్తు ఫారములను 1961 అక్టోబరు 16 లోగా పరీక్షకునుముతోనహా పంపాలి నిర్ణీత దరఖాస్తు ఫారములు కార్యదర్శి ఢిల్లీ పాలిటెక్నిక్ ఢిల్లీ అన్న చిరునామాకు వ్రాయవలెను

ఆరోగ్యమంత్రి పర్యటన

ఆరోగ్య వైద్య శాఖామంత్రి శ్రీ పి వి జి రాజు 1961 అక్టోబరు 14 వ తేదీన రాత్రి 10-50 గంటలకు బయలు దేరి వాలేరు వెళ్లారు అక్టోబరు 20 వ తేదీ సాయంత్రం 4 00 గంటలకు హైదరాబాదుకు తిరిగి వస్తారు.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, అక్టోబరు 11	
ప్రారంభ ధర	34-98
ముగింపు ధర	34

సవరించిన అమ్మకంపన్ను చట్టంలో వివాదాంశాలు

ప్రతిపక్షం వైఖరిపై శ్రీ సుందరయ్య ప్రకటన

హైదరాబాదు, అక్టోబరు 11

గత వర్షాకాల సమావేశంలో రాష్ట్రశాసన సభ ఆమోదించిన అమ్మకం పన్ను సవరణ బిల్లులో అమ్మకంపన్ను సలహా సంఘం అంగీకరించిన ప్రతిపాదనలు మాత్రమే చేర్చబడినాయని ప్రభుత్వం చేస్తున్న వాదన సత్యదూరమైనదని అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య వేడొక పత్రికా ప్రకటనలో అన్నారు.

ఒక వర్తకుడు సమర్పించిన లెక్కలలో ఎక్కడో ఏదో ఒక చిన్న విషయాన్ని వదిలేసినంత మాత్రాన దానిని ఆధారంగా చేసుకొని యేడాది మొత్తంలో పలావా ఇంత వ్యాపారం జరిగి ఉంటుందని అంచనా వేయటాన్ని సభ్యులు అతి తీవ్రంగా వ్యతిరేకించారని అయన పేర్కొన్నారు. అలాగే 1957కు అరేళ్ల క్రితంనుంచి శాసనాన్ని అమలు పరచటాన్ని సభ్యులు వ్యతిరేకించారు. అయితే రాజీ మార్గంగా ఈ సవరణ బిల్లును అసెంబ్లీ ఆమోదించిన వాటికి అరేళ్ల క్రితం నుంచి దాని అమలుకు అంగీకరించారని అయన అన్నారు.

సవరణ బిల్లును అసెంబ్లీ ఆమోదించిన సమయంలో ముఖ్యమైన ఇతర సమస్యల కారణంగా తాను హైదరాబాద్ నుంచి వెళ్ళిపోవలసి వచ్చి అసెంబ్లీ సమావేశానికి హాజరు కాజాలనందుకు విచారాన్ని ప్రకటిస్తూ, శ్రీ సుందరయ్య శాసనంలోని ఆ నిబంధనలను మార్చించటానికి అవి అమలు కాకుండా నిలిపి ఉండేటట్టు చేయటానికి తమ పార్టి అసవరమైన తోడ్పాటును అందజేయగలదని అన్నారు.

భీమా పాలసీదారులకు త్వరలోనే బోనస్

న్యూఢిలీ, అక్టోబరు 11

వచ్చే కొన్ని రోజులలోనే జీవిత భీమా సంస్థ పాలసీ దారులకు బోనసు ప్రకటించ గలదని తెలుస్తున్నది.

కళాఖండాల కొనుగోలు సంఘం

మద్రాసులో సమావేశాలు

న్యూఢిలీ అక్టోబర్ 11

జాతీయ మ్యూజియం తాలూకు కళాఖండాలు కొనుగోలు సంఘం 1961 నవంబరు 13 14 15 తేదీలలో మద్రాసులోని పురాతత్వ మ్యూజియంలో సమావేశమౌతుంది ఉత్తమ కళాప్రావీణ్యం, అతిప్రాచీనమూ అయి జాతీయ పారంపరంగల రాతి లోహపు శిల్ప కళాఖండాలు, శాసనాలు, టెర్కుటెల్సు పురాతనాయుధాలు, నాణెములు ఆభరణాలు మొదలినవాటిని న్యూఢిల్లీలోని జాతీయ మ్యూజియంలో భద్రపరచ దానికిగాను ఎంచుకుంటారు

కళాఖండాలను అమ్మడానికి వారు

ధరలు

[కొత్తూరు సీతయ్యగుప్త]

ఫోన్: (4255)

బుధవారం, 11-10-1961

100 కిలోగ్రాముల తూకంలో

వస్త్రబియ్యం	66-50	78-00
ముతక బి:	55-00	57-00
అప్పుళ్ళు	56-00	61-00
19 నెంబరు బి:	57-00	60-00
గొట్టు	50-00	53-00
24 నెం. బి:	67-00	68-00
యస్.కె. బి:	66-00	67-00
కుమ్మ బి:	60-00	61-00
కె. 12	65-00	66-00
డి. బి.	62 00	62 50
తెల్ల జొన్నలు	36-00	40-00
పట్టి జొన్నలు	30-00	35-00
పచ్చ జొ:	—	—
సామలు	114 00	129-00
కందులు	48-00	45-00
ఎర్ర కందులు	34 50	37-00
పెసలు	36-00	39 00
మినుములు	47-50	51 00
లంకలు	—	—
పెసగలు	43-00	48 00
ఉలవలు	31-00	32 00
నల్లం	26-00	35-00
మిర్చి	90-00	140-00
తంతపండు	60-00	90-00
ఉలిగడ్డ	32-00	39 00
గోధుమ	56 00	60-00
ఎర్రగోధుమ	—	—
నుక్క గోధుమ	—	—
బియ్యపుపిండి	41-00	45-00
నువ్వులు	108-00	108-00
ఆముదాలు కొ:	55-00	62-00
" పాతది		79-00
" పెద్దది		115-00
ఆముదాలు	60-00	68-00
తవిడిగింజలు	29 00	35-00
జూకి 10 కి.గ్రా	18 12	18 25
కొబ్బరి కొప్ప	60-00	62-00
కొబ్బరి కొప్ప	82-00	83 00
బుడకకొప్ప	72-00	72-00
పేనిక కొప్ప	78-00	85-00
తుక్కు కొప్ప	60-00	64-00
తుక్కుగడ్డకొప్ప	38 00	36-00
[illegible] కొప్ప	38-00	41-00
[illegible]	65-00	69-00
[illegible]	46-00	50 00

[illegible] పూమయ్య నారాయణ [illegible] వర్తకులు

[illegible] సిలింగ్ బజార్

[illegible]

[illegible]	149-00
[illegible]	144 25
[illegible]	238-00
[illegible]	2-40
[illegible]	04 00

[illegible]

[illegible] అక్టోబర్ 11

[illegible]	2960.0
[illegible]	266 00
[illegible] రాడి	125 00
[illegible]	96-75

(ప్రతి రాడి (స్కంటల్ ధర)

బెంగాల్ దేశీ రు.	229-00	268-00
ధోలేరా	218-00	219 00
జరిల్లా	229-00	256-00
విజయాబ్రోచ్	259-00	298-00

విదేశీ

కార్నాక్	1625.00	1950-00
సూడాన్	1830-00	1850-00

మామిడిగింజలు (బాయిదా)	158 25
పచ్చ పెసర (మ)	109-00
అవిశె (మ)	85 50
ప్రతి గింజలు (మ)	94-00
మామిడి గింజలు (రాడి)	
[illegible]	42-00
" (విశా)	48 00
కొరమాండల్	45-00
అవిశె (పెద్దది)	38 75
(కొత్తది)	44 75
(చిన్నది)	37-00
ఆముదాలు (మద్రాసు)	82-37
(పెద్దది)	81 25
వేరుశనగ మానె (రాడి)	18 70
అవిసెమానె (రాడి)	18 00
ఆముదం మొదటిపటు	14 80
రెండవ రకం	14 80
కొబ్బరిమానె	24 00
కర్పూరం (రాడి)	21-50
లవంగాలు (")	360-00
మరియాలు (")	206-00

జర్మనీ సమస్యపై బ్రిటిష్ ప్రధానితో గ్రోమికో చర్చలు

సంఘర్షణ రాకుండా చూచేందుకు అగ్రరాజ్యాలు అనుకూలమని ప్రకటన

లండన్, అక్టోబరు 11

బ్రిటిష్ ప్రధాని హెరాల్డు మాక్మిలన్‌తో సోవియట్ విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికో నిన్న 105 నిముషాలు జర్మనీ సమస్యపై చర్చలు జరిపారు.

ఈ చర్చలలో బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డ్ హైం కూడా పాల్గొన్నారు

సంమరణను నివారించేందుకు అందరు ముఖ్యంగా అగ్రరాజ్యాలు తమ చేతనైనదంతా చేయాలనే అభిప్రాయం అందరిలోను ఉన్నట్టు అమెరికాలోను ఇంగ్లండ్‌లోను తాము జరిపిన చర్చలవల్ల తమకు అభిప్రాయం కలిందని ఈ సంభాషణల అనంతరం శ్రీ గ్రోమికో విలేకరులతో అన్నారు.

అంతరాష్ట్రీయ వివాదాంశాలన్నింటికి శాంతియుత పరిష్కార మార్గం సాధించాలనే అభిప్రాయం గూడా అగ్రరాజ్యాలలో ఉన్నట్లే తనకు తోచిందన్నారు.

మాక్మిలన్‌తోనే గాదు ఆయనతో ఏ సమస్యపై సంభాషణలు జరిపినా, అవి ప్రయోజనకరంగానే ఉండగలవని బలే దానికి తూకంగాని కొలతగానీ యింత అని చెప్పలానికి వీలులేదని బెర్లిన్ సమస్యపై జరిపిన చర్చల గురించి అడుగగా గ్రోమికో జవాబు చెప్పారు.

చర్చల అనంతరం బ్రిటిష్ అధికారవర్గాలలో విచారించగా బెర్లిన్ జర్మనీ సమస్యల పరిస్థితి మార్పేమీ లేదని తెలిసింది.

పాశ్చాత్య రాజ్యాల వర్గీయం లేకుండా స్వతంత్రంగా తూర్పు జర్మనీతో రహస్య సంధి కుదుర్చుకోవటం విషయ పరిణామాలకు దారితీయగలదని బ్రిటిష్ వర్గాలు హెచ్చరించినట్లు తెలిసింది.

గ్రోమికోతో యీ వారు మాక్మిలన్ జరిపిన చర్చలు పాశ్చాత్య రాజ్యాల తరపున జరిపిన చర్చలని గాని అమెరికా అధ్యక్షునితో జరిపిన చర్చల కొనసాగింపే యీ చర్చలని గాని భావించడానికి వీలులేదని విషయజ్ఞుల భావన.

పెళికొడుకులేని పెళి

బెంగళూరు అక్టోబర్ 11

పెళి అవగానే కనీసం పెళికొడుకు పెళ్ళికూతురూ ఉండాలనే భావం అందరిలోనూ ఉంటుంది.

కాని—

పెనూరులో మొన్న జరిగిన పెళ్ళికి పెళ్ళికొడుకు పోజరు కాలేనందున ఆయన తరపున ప్రతినిధిగా ఆయన జాతి పరిమాణ స్వీకారం చేశాడు

హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ లతీఫ్ నజీర్ అనబడే అసలు పెండ్లికొడుకు ప్రయాణ సౌకర్యంలేక వారుకదల లేనందున ఈ చరిత్రాత్మక సంఘటన జరిగింది

వధువు హజిరాబేగం త్వరలోనే అమెరికాలోని తన భర్త వద్దకు వెళనమవుతున్నది

టాంగన్యీకాలోని ఆసియా సిబ్బంది

ధర్మకర్తృత్వ సంఘానికి వినతి

న్యూయార్క్, అక్టోబర్ 11

వచ్చే డిసెంబరు మాసంలో స్వాతంత్ర్యం పొందే టాంగన్యీకాలోని ఆసియా దేశాల ఉద్యోగులకు కూడా బ్రిటిష్ ఉద్యోగాల వలెనే పక్షపాత పరివారం ఇవ్వాలని సమితి సర్వసభ్యత నిధి ధర్మకర్తృత్వ సంఘాన్ని టాంగన్యీకాలోని ఆసియా ఉద్యోగుల సంఘ ప్రతినిధులు లిరు సురువురు కోరారు స్వతంత్ర టాంగన్యీకా అనంతరకాలానంతరం అన్ని ఉద్యోగాలకూ విదేశీయుల స్థానే అమెరికా వారినే నియమించాలనే పథకం వల్ల ఈ సమస్య తలెత్తింది.

ఈ ప్రతినిధులు శ్రీ పి. కె జి [illegible] గారలు, గత వారంలో జరిగిన ధర్మకర్తృత్వ సంఘ సమావేశానికి కూడా హాజరయ్యారు.

ఈ విషయంలో టాంగన్యీకా ప్రభుత్వంపై తమ కేమీ అరోపణలు లేవని, దేశపాలనాధికారిని నిర్వహిస్తున్న బ్రిటిష్ జాతి విభేదాన్ని పాటిస్తూ ఒక్క ఏరోపా దేశాలకు చెందిన ఉద్యోగులకే సమ పరివార పథకాన్ని వర్తింప చేసిందని వీరు విమర్శించారు.

ఈ విధానం నెతిలో పాంథిక న్యాయాలకు విరుద్ధంగా ఉన్నదని శ్రీ నాయర్ అన్నారు బ్రిటిష్ ప్రభుత్వ నియమితులైన దేశ ఉద్యోగులకు మాత్రమే వర్తించటలు ఈ పథకాన్ని రూపొందించినా, దాని లో 400 మంది యూరోపియన్ అధికారులు కూడా చేర్చబడారని తెలుపుతూ ఈ విషయంలో బ్రిటిష్ ప్రభుత్వ విధానం 'జాతి వివక్షణా విధానంకంటే అధ్వాన్నంగా ఉందని శ్రీ నాయర్ విమర్శించారు

బ్రిటన్‌పై ఇరాక్ నిరసన

న్యూయార్క్, అక్టోబర్ 11

కువాయిట్‌లోని నూనె గనులపై బ్రిటన్ పెత్తనానికి నిరసనగా అన్ని దేశాల ప్రతినిధులు తమతో సహకరించవలసిందిగా ఇరాక్ ప్రతినిధి వర్గం నేడు సమితి సభ్యులను కోరింది

కువాయిట్ మీద ఇరాక్‌కు నిర్వివాదాధికారమున్న విషయం బ్రిటన్‌కు తెలుసునీ అయినా ప్రపంచ దృష్టిని తమ సూత్రం వలన విధానం నుండి మరల్చడానికి ఈ యెత్తులు యెత్తుతున్నదనీ వారు ఆక్షేపించారు

జాతిలో స్వాతంత్ర్యం ఇవ్వడానికి ముందే కువాయిట్‌పై బ్రిటిష్ సైనిక దళాలు కాచ్చి విషయం ప్రపంచానికి తెలిసిన కాదు ఈ చర్యతో అది ఇరాక్ జాతీయతా మార్పు భంగపరచాలని ఆశించిందని ఆరోపించారు.

Printed by K R Pattabiram B A Published by K R Nandagopal I M F E for the Proprietors at the 'Deccan Chronicle' Press 36 Sarojini Devi Road Secunderabad Managing Editor K R Nandagopal Editor Gora Sastri

మార్కెటింగ్ వ్యవహారాల అమెరికన్ వివరుడు డాక్టర్ గర్డన్ జీ బార్నెవెల్ గత శుక్రవారంనాడు మద్రాసులో అడ్వరయిజ్‌మెంట్ క్లబ్ సమావేశంలో ప్రసంగిస్తున్నప్పటి దృశ్యం పై చిత్రంలో (కుడివుంచి) శ్రీ ఆర్. కె స్వామి సభకు అధ్యక్షత వహించిన శ్రీ పి ఎస్ శ్రీనివాసన్ శ్రీమతి బార్నెవెల్‌నుకూడా చూడవచ్చు

మధ్యప్రదేశ్ నుంచి జంట జాబితాలు

కాంగ్రెస్ వర్గాలమధ్య రాజీ కుదరని కారణం

భోపాల్, అక్టోబర్ 11

మధ్యప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘంలో వివాదాలు తొలగనందున, రెండు వర్గాలవారు వేర్వేరుగా రెండు జాబితాలను శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి సమర్పించుటకు అంగీకరించారు.

ఈ జాబితాలను పరిశీలించి శ్రీ శాస్త్రి తమకు తోచినవారికి కాంగ్రెస్ టిక్కెట్లు శిఫారసు చేయదగునని గూడా ఉభయవర్గాలూ అంగీకరించాయి.

మంత్రివర్గీయులు ప్రదేశ్ కాంగ్రెస్ వర్గీయులు గూడా రాష్ట్రంలోని 248 అసెంబ్లీ సీటుకు, 86 పార్లమెంటు స్థానాలకు తమ తమ గ్రూపు అభ్యర్థుల జాబితాలను శ్రీ శాస్త్రికి సమర్పించనున్నారు ఈ రెండు జాబితాలను చూచుకున్న మీదట కేంద్ర ఎన్నికల సంఘానికి శ్రీ శాస్త్రి తమ శిఫారసులు అందజేస్తారు

మధ్య ప్రదేశ్ ఎన్నికల సంఘం సమావేశాలలో మొదటి నుంచి ఏ ఐ సి సి రెండవ వర్గీయులు శ్రీబల్వంత రాయ్ మెహతా పాలయ్యారు వారు అశమితి సమావేశాలలో జరిగిన చర్చల వరళిని అధ్యక్షవ్యవహారాలను శ్రీ శాస్త్రికి తెలియ వచ్చెదరని తలంచబడుతున్నది

అసెంబ్లీ సభ్యుల లో మూడవ వంతు మంది వెబ్బలగాలనే నియమించగల ఉభయ వర్గాల మధ్య అభిప్రాయ భేదాలు ఎక్కువ వెనటున్నది, ఈ-నియమం ప్రకారం 75 మంది ఎన్నికల అభ్యర్థులు విరమించుకోవలసి యున్నది. దీనికి గాను 10 మంది తిరిగి దరఖాస్తు పెట్టుకోలేదు కాబట్టి మరో 85 మందికి టిక్కెట్లు యివ్వకుండా వుంటే యీ నియమం పాటించినట్లవుతుందని మంత్రి వర్గీయులవాదం ఈ వాదాన్ని ప్రదేశ్ కాంగ్రెస్ వర్గం అంగీకరించలేదు పలువురు మంత్రులతో సహా దరఖాస్తు చేసినవారిలో పక్షులలో మూడవ వంతు మందిని అంటే దరఖాస్తు చేయని 40 మంది గాక మరో 60 మంది దాకా టిక్కెట్లు ఇవ్వకుండా ఉండాలని వారి వాదం దీనికంతకూ మూలకారణం ముఖ్యమంత్రికటా వాయకత్వాన్ని కాదనే ఉద్దేశ్యమే నని మంత్రివర్గీయుల అరోపణ

భూగర్భంలో అమెరికా అణు బంబు ప్రయోగం

వాషింగన్ అక్టోబర్ 11

నెవాడపర్వత భూగర్భంలో గత రాత్రి అమెరికా అణు బాంబు ప్రయోగం జరిపిందనీ అమెరికా అణుశక్తి సంస్థ ప్రకటించింది

రోదసిలో అణు [illegible] రష్యా [illegible] అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ అణు కూడా పరీక్షలను ప్రారంభించడానికి నిశ్చయించారు. అమెరికా జరిపిన ప్రయోగాలలో ఇది మూడవది.

బట్టల టోకువ్యాపారుల భారత సమాఖ్య మహాసభ నిర్ణయం

గ్వాలియర్ అక్టోబర్ 11

ఇక్కడ జరిగిన బట్టలవర్తకుల సభలో తొలుగా వస్త్ర విక్రయం చేసే వారి సమాఖ్య నొకదానిని అఖిల భారత స్థాయిలో నెలకొల్పడానికి తీర్మానించారు

వస్త్రాలపై ధరల ముద్రణ బట్టల మిల్లు యజమానులే ఉంచి విక్రయాలలు ప్రారంభించడం మున్నగు అంశాలపై ప్రభుత్వ నియమాలను ఖండిస్తూ తీర్మానించారు

భావనగర్‌లో ఆక్సిజన్ కర్మాగారం

రాజకోట అక్టోబరు 11

సౌరాష్ట్రంలోని భావనగర్‌లో ప్రథమంగా యేర్పడబడనున్న ఆక్సిజన్ కర్మాగారం ఈ నెలఖరుకు ప్రారంభింప బడుతుంది ఇది ఒక బాంబాలు వాణిజ్య సంస్థ చెందింది దీని ఖరీదు రు 2,00,000 లు రుపీ పేమెంటు పద్ధతిమీద జర్మనీ నుంచి దిగుమతి చేసుకొన్న రు 400 000 విలువ గలిగిన యంత్ర సామాగ్రితో ఇది తయారయింది.

"నగరంలోని ప్రభుత్వసిబ్బందికి రు. 20 సిటీ అలవెన్సు ఇవ్వాలి"

సెక్రటేరియట్ ఎస్. జి. ఓ. సంఘం అధ్యర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 11

హైదరాబాదులోని ప్రభుత్వ సిబ్బందికి అదనంగా రు 20లు సిటీ అలవెన్సు ఇవ్వాలని కోరుతూ సెక్రటేరియట్ ఎస్. జి. ఓ. ల సంఘ సర్వసభ్య సమావేశం గత 9వ తేదీన ఒక తీర్మానం గావించింది.

ప్రస్తుతం ఉద్యోగులకు ఇస్తున్న కరువు భత్యం అందరికీ వూరిగా బేసిక్ వేతనంలో కలిపివేయాలని జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ గావించిన సూచనను ప్రభుత్వం అమలు జరపాలని గూడా ఆ సమావేశం అభ్యర్థించింది

సచివాలయంలోని ఆంధ్ర జిల్లాల సిబ్బంది కనీసం కొంతమేరకు గూడా ఒక్కటిగా వెనక్కి తిరిగి వెళ్ళేందుకు నియమించాలనీ మరో తీర్మానంలో కోరారు

ముల్కీలకు హైదరాబాద్‌లో ఉద్యోగావకాశాలయిస్తున్నప్రాధాన్యం వలనే ఆంధ్ర ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను నియమించేటప్పుడు ఆంధ్ర ప్రభుత్వ సిబ్బంది పిలలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్రాన్ని కోరవలసిందిగా మరో తీర్మానంలో రాష్ట్ర ప్రభుత్వానికి అభ్యర్థించారు

నిర్మించనున్న నూతన సచివాలయం దగ్గరలోనే సచివాలయం సిబ్బందికి అదే కొనుగోలు పద్ధతిపై ఇండ్లు కట్టించి యివ్వాలని మరో తీర్మానంలో అభ్యర్థించారు

ఈ సర్వసభ్య సమావేశానికి శ్రీ చామనుంతరావు అధ్యక్షత వహించారు ఈసభలో శ్రీ వి. కృష్ణయ్యను మరో కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

పాకిస్తాన్ నిర్వాసుల జీతాల సమస్య

పరిష్కారదశలో ఉన్నట్లు ప్రకటన

న్యూఢిల్లీ అక్టోబరు 11.

పశ్చిమ పాకిస్తాన్ నుండి వెడలగొట్టబడిన వారిలో సుమారు 78 మంది వరకూ తమ పెన్షనూ, జీతాల బకాయిలూ [illegible] ప్రావిడెంట్ ఫండు మొదలగు [illegible] ఇంతవరకూ చేయగలిగామని కేంద్ర పునరావాసశాఖా మంత్రి తెలుపుతున్నారు

ఇంత వరకూ ఈ కేసుల కింద మొత్తం 12 లక్షల రూపాయలు వారికి చేరాయి మరొక 20 లక్షల రూపాయల వరకూ కావాలట

నేడే లావోస్‌రాజుతో సోవన్న చర్చలు

మాస్కో అక్టోబర్ 11

గురువారంనాడు లావోస్ రాజు సౌరంగ్ వతానాతో సోవన్న పౌమా చర్చలు జరపనున్నారు

సోవన్న పౌమాను లావోస్‌లోని ప్రధాన రాజకీయ పక్షాలు మూడింటితో ఏర్పడి నున్న మిశ్రమ ప్రభుత్వానికి ప్రధాన మంత్రిగా ఉండాలని నిర్ణయించుకున్న విషయం పాఠకులకు తెలిసిందే

ఎలిజబెత్ రాకపుల్ గుజరాత్‌కు 102 వేల వ్యయం

అహమ్మదాబాద్ అక్టోబర్ 11

బ్రిటిష్ రాణి ఎలిజబెత్ అగమన సందర్భంలో గుజరాత్ ప్రభుత్వానికి లక్షాఇరవైరెండు రూపాయలు ఖర్చయిందనీ విధానసభలో ముఖ్యమంత్రి మెహతా తెలిపారు

అయితే ఈ మొత్తంలో అసలు మాత్రం రాష్ట్రం భరిస్తుందనీ మిగిలిన సొమ్ము కేంద్రం ఇస్తుందనీ ఆయన అన్నారు.

అపాయాన్ని అడ్డిన అపాయకుడు

బెజవాడ అక్టోబర్ 11

ఈరోజు రైల్వేలో ఎదురెదురుగా ఒక ట్రాక్ మీద వస్తున్న రెండు రైళ్ళు ఢీకొట్టకుండా ఒక గ్రామీణుడు కాపాడిన ఉదంతం ఇక్కడ తెలియవచ్చింది

ఖాజారియా నుండి ఒక్క రెలూ మన్సి నుండి ఒక ఎక్కు పెన్సూ ఒకే ట్రాక్ మీద ఎదురెదురుగా వస్తూండగా మారి ఈ గ్రామీణుడు పటాలకడంగా ఎర్రగుడ్డ ఊపుతూ నిలబడ్డాడు

ప్రమాద సిత గురించగానే రెళ్ళురెండూ ఆగి వెనుకముఖం పట్టాయి

హైదరాబాద్ అక్టోబర్ 10

ఆంధ్రప్రదేశ్ ముస్లింలీగ్ నూతన అధ్యక్షుడు మౌలానా సయ్యద్ షా నూరుల్లా పోటీనీ మృతికి సంతాపం ప్రకటించినది

జ్ఞాపకం పెట్టుకోండి
మాజ్డా
దీపాలు
దీర్ఘకాలం
కాంతివంతంగా
ఉంటాయి
మరియు AEI
ఏఈఐ పంకాలు
వల్లదనమిచ్చి
హాయి చేకూర్చగలవు
సీలింగ్ పంకాలు
పెడెస్ — ఏ సీ కెపాసిటర్ టైపు
36", 48", 55" & 60"
ఎక్స్ట్రా — డీ సీ. 36", 48", 56" & 60"
ఆసిలేటింగ్ 16" టేబిల్ పంకాలు-
డీ.సీ. & ఏ.సీ
డింక్స్ హూవర్ డింక్స్ కెపాసిటర్ టైపు
వివరములకు:
అసోసియేటెడ్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) ప్రైవేట్ లి.
పోస్టు బాక్సు 271 కలకత్తా-1 • పోస్టు బాక్సు 484 బొంబాయి-1 • పోస్టు బాక్సు 345 న్యూ ఢిల్లీ-1 • పోస్టు బాక్సు 2710 మద్రాసు-2
పోస్టు బాక్సు 581 కెనగుబూరు-2 • పోస్టు బాక్సు 50 కోయంబత్తూరు • పోస్టు బాక్సు 59 జాగ్వూరు-1

ఇతర ఫిల్టర్ సిగరెట్లన్నిటికంటె సిమ్లా నే ఎక్కువమంది త్రాగటానికి గల కారణం